తీన్మార్
తెలుగు దినపత్రిక

## వ్యవసాయదారులకు వధువులు కరువు !

తమ కులాలకు చెందిన అమ్మాయిలను చేసుకోవడానికి అన్ని ప్రయత్నాలు చేసి వయసు పెరిగిపోయి ఇక పెళ్లి జరగదేమో అని సందిగ్ధంలో పడిన వారు ఈ తరహా వివాహాలకు సిద్ధమవుతున్నారు. తమ ప్రాంతంలోని దిగువ కులాల అమ్మాయిలను చేసుకోవడానికి కుల హోదా అడ్డువచ్చి దూర ప్రాంతాల అమ్మాయిలను చేసుకుంటున్నారు. వ్యవసాయం మీద ప్రధానంగా ఆధారపడిన కుటుంబాలకు తమ అమ్మాయిలను ఇచ్చేందుకు తల్లిదండ్రులు ఇష్టపడడంలేదు. అనేక దశాబ్దాలుగా పంటలు పండకపోవడం, ఒకవేళ పండినా గిట్టుబాటు కాకపోవడం, అప్పులు పెరిగిపోవడం, ఎక్కువ సమయం కాయకష్టం చేయాల్సి వుండడంతో వీరికి అమ్మాయిలను ఇవ్వడానికి తల్లిదండ్రులు అయిష్టత చూపుతున్నారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారిని వివాహం చేసుకోవడానికి అమ్మాయిల్లో తీవ్రమైన నిరాసక్తత వుంది. అనంతపురం జిల్లా లోని మిడుతూరు గ్రామంలో జరిగిన ఓ వివాహంలో పెళ్లి కుమారునికి కన్నడం రాదు. పెళ్లి కూతురికి తెలుగు రాదు. వారిద్దరికీ పెద్దల సమక్షంలో వివాహం అయ్యింది. గుత్తి మండలంలోని ఒక గ్రామంలోని రాముడు (పేరు మార్చబడింది) అనే రైతుకు తొమ్మిది ఎకరాల చీనీ తోట వుంది. ఒక్కడే కుమారుడు. పదో తరగతి వరకు చదువుకున్నాడు. ఏ అలవాట్లు లేవు. 32 సంవత్సరాల వయసు వచ్చినా పెళ్లి కాలేదు. మొదట్లో తమ కులం అమ్మాయి కోసం వెతికి చూశారు. చివరకు ఏ కులమైనా పర్వాలేదు అనుకున్నారు. చిట్టచివరకు కర్ణాటక లోని గుల్బర్గా ప్రాంతానికి వెళ్లి పెళ్లి చేసుకున్నారు. ఇతర రాష్ట్రాల నుండే కాదు, మన రాష్ట్రంలోని శ్రీకాకుళం, తెలంగాణ లోని అదిలాబాద్ లాంటి సుదూర జిల్లాల అమ్మాయిలతో పెళ్ళిళ్లు జరుగుతున్నాయి. ఇలా ఒకటి కాదు రెండు కాదు, అనంతపురం జిల్లాలో పరిశీలించిన ఏడు మండలాల్లో గత రెండు సంవత్సరాల్లో సుమారు ఈ తరహా వివాహాలు 600 పైగా జరిగాయి. రాష్ట్రంలో వేల సంఖ్యలో జరుగుతున్నాయి. పురుషుల కంటే స్త్రీలు తక్కువ వున్న హర్యానా, పంజాబ్, బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలతో పాటు మన రాష్ట్రంలో కోస్తా ప్రాంతాల్లో కూడా ఈ తరహా పెళ్లిళ్ల గత కొన్ని సంవత్సరాలుగా జరుగుతున్నాయి. కాని లింగ నిష్పత్తి చాలా రాష్ట్రాలతో పోలిస్తే మెరుగ్గా వుందని లెక్కలు చెబుతున్న ఆంధ్ర ప్రదేశ్‌లో పొరుగు రాష్ట్రాలు, సుదూర జిల్లాలకు చెందిన అమ్మాయిలను ఎందుకు చేసుకుంటున్నారు? సాధారణంగా జరిగే పెళ్లిళ్ల లాంటివి కాదు ఇవి. లక్షల రూపాయలను పెళ్లిళ్ల బ్రోకర్లకు, అమ్మాయిల తల్లిదండ్రులకు అప్పచెప్పి ఇరుపక్షాల పెద్దలు అంగీకరించి చేసుకుంటున్న వివాహాలు. అన్నిటికంటే దారుణం అబ్బాయిల కంటే అమ్మాయిల వయసు 15 నుండి 20 సంవత్సరాలు తక్కువగా వుండడం. ఇలాంటి వివాహాలు ఎందుకు జరుగుతున్నాయి ? పొరుగు రాష్ట్రాల నుండి, ఇతర జిల్లాల నుండి పెళ్లికూతుళ్లను తెచ్చుకుంటున్న అబ్బాయిల కుటుంబాల్లో ఎక్కువ భాగం అగ్రకులాలకు చెందిన వారు వుంటున్నారు. దీనికి ముఖ్య కారణం ఈ పెళ్లిళ్లకు సిద్ధపడుతున్న అబ్బాయిల్లో ఎక్కువమంది మధ్యలోనే చదువులు నిలిపేసి, వ్యవసాయం మీద ఆధారపడి గ్రామాల్లోనే వుంటున్నారు. కుటుంబాల్లో కుల కట్టుబాట్లు, పెత్తందారీ లక్షణాలు పుష్కలంగా వుండి...తమ కులాలకు చెందిన అమ్మాయిలను చేసుకోవడానికి అన్ని ప్రయత్నాలు చేసి వయసు పెరిగి ఇక పెళ్లి జరగదేమో అని సందిగ్ధంలో పడిన వారు ఈ తరహా వివాహాలకు సిద్ధమవుతున్నారు. తమ ప్రాంతంలోని దిగువ కులాల అమ్మాయిలను చేసుకోవడానికి కుల హోదా అడ్డువచ్చి దూర ప్రాంతాల అమ్మాయిలను చేసుకుంటున్నారు. వ్యవసాయం మీద ప్రధానంగా ఆధారపడిన కుటుంబాలకు తమ అమ్మాయిలను ఇచ్చేందుకు తల్లిదండ్రులు ఇష్టపడడంలేదు. అనేక దశాబ్దాలుగా పంటలు పండకపోవడం, ఒకవేళ పండినా గిట్టుబాటు కాకపోవడం, అప్పులు పెరిగిపోవడం, ఎక్కువ సమయం కాయకష్టం చేయాల్సి వుండడంతో వీరికి అమ్మాయిలను ఇవ్వడానికి తల్లిదండ్రులు అయిష్టత చూపుతున్నారు. గ్రామీణ ప్రాంతాలకు చెందినవారిని వివాహం చేసుకోవడానికి అమ్మాయిల్లో తీవ్రమైన నిరాసక్తత వుంది. ఒకనాడు ఎంతో గౌరవప్రదమైన వృత్తిగా కీర్తించబడి, కోట్లాది మందికి అన్నం పెట్టిన వ్యవసాయదారునికి వధువు దొరకని పరిస్థితి ఎందుకు వచ్చింది ? ఈ తరహా వివాహాలకు అమ్మాయిలు, అమ్మాయిల కుటుంబాలు ఎందుకు అంగీకరిస్తున్నాయి. ఈ కుటుంబాలు కూడా వ్యవసాయం మీద ఆధారపడినవే. ఈ కుటుంబాల పేదరికం అమ్మాయిలకు శాపంగా మారింది. ఇతర రాష్ట్రాలు లేదా సుదూర జిల్లాల నుండి చేసుకుంటున్న అమ్మాయిల్లో ఎక్కువ మంది కర్ణాటక లోని గుల్బర్గా, మంగళూరు, మన రాష్ట్రంలోని శ్రీకాకుళం, విజయనగరం, తెలంగాణ లోని అదిలాబాద్ వారు వుంటున్నారు. ఈ ప్రాంతాలు వ్యవసాయం మీద ఆధారపడి శతాబ్దాలుగా వెనుకబడి వుండడం, సామాజిక వెనుకబాటు, పేదరికం, నిరక్షరాస్యత, గ్రామాల్లో సరైన పనులు దొరకకపోవడం వీటికి తోడు ఆడపిల్లల పట్ల వున్న వివక్ష ఈ రకమైన పెళ్లిళ్లకు ప్రధాన కారణాలు. ఈ పెళ్లిళ్లు చేసుకుంటున్న అమ్మాయిల్లో అత్యధికమంది వెనుకబడిన కులాలకు చెందిన మైనర్ అమ్మాయిలు కావడం విషాదం. పేదరికం, లింగ వివక్షకు తోడు సామాజిక సమస్యలు కూడా ఇందుకు కారణమౌతున్నాయి. ఈ తరహా వివాహాలకు మూలాలు వ్యవసాయ సంక్షోభంలో, భూస్వామ్య భావజాలంలో వున్నాయి. వ్యవసాయం మీద ప్రధానంగా ఆధారపడిన భారతదేశం నేడు తీవ్రమైన వ్యవసాయ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. పెట్టుబడిదారీ వ్యవసాయ పద్ధతులు పెరిగే కొద్దీ చిన్న, సన్నకారు రైతులు ఈ సంక్షోభంలో మరింతగా కూరకుపోతున్నారు. కొన్ని దశాబ్దాల క్రితం వ్యవసాయానికి అవసరమైన విత్తనాలు, ఎరువులు, పరికరాలు సాగుదార్ల స్వంతం లేదా ఆ గ్రామంలోనే పొరుగువారి నుండి సహాయం తీసుకునే సౌలభ్యం వుండేది. ప్రభుత్వ, సహకార బ్యాంకింగ్ వ్యవస్థ ద్వారా రుణ సదుపాయం వుండేది. ప్రభుత్వం మార్కెట్ యార్డ్స్, ఇతర కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల పంటలు సేకరిస్తుండడంతో కొంతమేరకైనా గిట్టుబాటు ధర దక్కేది. 1991 తరువాత ఈ పరిస్థితులన్నీ వేగంగా మారాయి. వ్యవసాయానికి కీలకమైన విత్తనాలు కార్పొరేట్ కంపెనీల చేతుల్లోకి వెళ్లాయి.

## 4వ బెటాలియన్ లో హోంగార్డ్ ఘనంగా రైసింగ్ డే

**– ముఖ్యఅతిథిగా పాల్గొన్న కమాండెంట్ డి శివ ప్రసాద్ రెడ్డి**





మామునూర్, డిసెంబర్ 06 (తీన్మార్ న్యూస్): నాలుగో బెటాలియన్ ఆవరణలో హోంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 61వ ఇండియన్ హోమ్ గార్డ్స్ రైసింగ్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కమాండెంట్ డి శివ ప్రసాద్ రెడ్డి బెటాలియన్ లో విధులు నిర్వర్తిస్తున్న హోంగార్డ్స్ ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ బెటాలియంలో విధులు నిర్వహిస్తున్న ప్రతి హోంగార్డ్ ఎంతో అంకితభావంతో, నిబద్ధతతో తమ విధులు నిర్వహిస్తున్నారని కొనియాడారు. హోంగార్డ్స్ కి ఏమైనా సమస్యలు ఉంటే సత్వరం పరిష్కరించడానికి కృషి చేస్తామని, ఎల్లవేళలా అండగా నిలబడతామని అన్నారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు జయరాం, రాంబాబు రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శోభన్, రమేష్, వెంకటేశ్వర్లు, దయాశీల, పురుషోత్తం రెడ్డి, రాజ్ కుమార్, అశోక్, అధికారులు, మినిస్టీరియల్ స్టాఫ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## నేటితరం యువత అంబేద్కర్ ఆలోచనతో ముందుకు నడవాలి

**– కాకతీయ యూనివర్సిటీ ఎస్ఎఫ్ఐ విద్యార్థి నేత మంద శ్రీకాంత్**



హన్మకొండ, డిసెంబర్ 06 (తీన్మార్ న్యూస్): దేశంలోనీ నేటితరం యువత విద్యార్థులు అంబేద్కర్ ఆలోచన విధానంతో ముందుకు నడవాలని కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి నేత SFI హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. బుధవారం రోజున అంబేద్కర్ గారి 67 వ వర్ధంతి సందర్భంగా కాకతీయ యూనివర్సిటీలోని ఎస్డిఎల్సీ దగ్గర ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశంలోనే అతి పెద్ద గొప్ప వ్యక్తిగా పేరుపొందిన మహనీయుడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన రాసిన రాజ్యాంగం వలన ఎన్నో కోట్ల మంది పేద ప్రజలు ఈరోజు భారతదేశంలో సంతోషంగా జీవిస్తున్నారన్నారు. అంటరానితనాన్ని కూకటి వేళ్లతో పెకిలించి ఈ దేశంలో మనుషులందరూ సమానమే అని సాటి చెప్పిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. కానీ ఈ దేశంలో ఉన్నటువంటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా మహనీయుల వర్ధంతులను ఘనంగా జరపలేక పోతున్నార న్నారు. ఈ దేశ మార్పు కోసం నేటితరం యువత విద్యార్థులు అంబేద్కర్ ఆశయాల కోసం వారి యొక్క ఆలోచన విధానం కోసం ముందుకు నడవాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు మచ్చ పవన్ కళ్యాణ్ శిరీష ప్రవలిక వైష్ణవి మానస అనూష తదితరులు పాల్గొన్నారు.

## నేటి సమాజానికి ఆదర్శనీయులు అంబేద్కర్



హన్మకొండ, డిసెంబర్ 06 (తీన్మార్ న్యూస్): అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం జీవితాంతం కృషి చేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నేటి సమాజానికి ఆదర్శనీయమని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దొగ్గెల తిరుపతి అన్నారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ, వర్ధంతి సందర్భంగా హనుమకొండలోని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సమాజంలో ఉన్న వివక్షత అసమానతలు తొలగించడం , అందరికీ విద్య, ఉపాధి ద్వారానే సాధ్యమవుతుందని, వెనకబడిన వర్గాల అభ్యున్నతి కోసం, వారిని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడం కోసం, రిజర్వేషన్లను కల్పించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని, అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్లను, కేంద్రంలోని బిజెపి సర్కార్, తుంగలోకి తొక్కుతుందని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తూ, రిజర్వేషన్లను తొలగించే కుట్ర చేస్తుందన్నారు. ఇప్పటికీ అణగారిన వర్గాలు విద్య వైద్యం ఉపాధి రంగాల్లో వెనకబడి ఉన్నారని, వారిని ఆదుకోవడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అయ్యాయని, అన్నారు. భారత రాజ్యాంగంలో బలహీన వర్గాల అభ్యున్నతి కోసం రిజర్వేషన్లను పొందపరిస్తే, వాటిని అమలు చేయకుండా కుట్ర పన్నుతున్నారన్నారు. చిన్నతనంలోనే ఎన్నో అసమానతలను ఎదుర్కొని, ఉన్నత స్థాయికి ఎదిగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేటి సమాజానికి ఆదర్శనీయమని యువత ఆయన ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో (ఐద్వా) మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు జయశ్రీ, జిల్లా నాయకురాలు రమాదేవి, ప్రజా సంఘ నాయకులు ధరావత్ భాను నాయక్, డివైఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

## ఇంటి గోడ కూలి దంపతులు మృతి

**– నివాళులర్పించిన దయాకర్ రెడ్డి**
**– ఆర్థిక సహాయంగా రూ.లక్ష అందజేత**





పాలేరు ప్రతినిధి, డిసెంబర్ 06 (తీన్మార్ న్యూస్): ఖమ్మం జిల్లా వ్యాప్తంగా గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో నేలకొండపల్లి మండలం, చెరువు మాదారం గ్రామానికి చెందిన నూకతొట్టి పుల్లారావు, లక్ష్మీల ఇల్లు దెబ్బతిని మంగళవారం రాత్రి మట్టి గోడ కూలి మీద పడడంతో ఇంట్లో నిద్రిస్తున్న దంపతులిద్దరూ దుర్మరణం చెందారు. విషయం తెలుసుకున్న పొంగులేటి క్యాంప్ కార్యాలయం ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి బుధవారం వారి పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రమాదం జరిగిన తీరును స్థానికులను దయాకర్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ దుర్ఘటన బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబానికి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అండగా ఉంటారని అభయమిచ్చారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని అభయమిచ్చారు. దయాకర్ రెడ్డి వెంట కాంగ్రెస్ నాయకులు శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, సర్పంచ్ సుజాత ఎంపీటీసీ పుష్పలత, స్థానికులు కృష్ణారెడ్డి, రవి, చంద్రారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాము, మరికంటి రమేష్, తదితరులు ఉన్నారు.

## రాజపేటలో అంబేద్కర్ ఘనంగా వర్ధంతి



రాజపేట, డిసెంబర్ 06(తీన్మార్ న్యూస్): రాజపేట పట్టణ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కూతురు లింగం ఆధ్వర్యంలో బుధవారం రాజాపేట లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలను గుర్తుచేస్తూ కొనియాడారు. ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజపేట అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కూతురు లింగం, చింతల దాస్, ఎర్ర గోకుల కృష్ణ, చింతల కోటయ్య, కొత్త కనకయ్య, చింతల కృష్ణయ్య, గుర్రం బాబు, గుర్రం శ్రవణ్, గౌడ నాగరాజు, ఎర్ర గోకుల హనుమంతు, ఎర్ర గోకుల ప్రశాంత్, నర్సింగం సాయి, రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, గడ్డం కృష్ణ, తలారి కరుణాకర్, డాక్టర్ కిషన్ సింగ్, కొన్నే విజయ్, రాజపేట మండల జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు ఉప్పల రమేష్, తదితరులున్నారు.

## ప్రాణం ఉన్నంతవరకు ప్రజల పక్షాన పోరాడుతా



నకిరేకల్ ప్రతినిధి, డిసెంబర్ 06(తీన్మార్ న్యూస్): నకిరేకల్ పట్టణంలో బుధవారం జరిగిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రాణమున్నంత వరకు ప్రజల పక్షాన నిలబడి పోరాడుతనని ప్రకటించారు. ప్రజల కోసం రాజకీయాల్లోకి వచ్చాను కనుక వారిని కాపాడడంలో ముందుంటానని పేర్కొన్నారు. రాజకీయంలో గెలుపు, ఓటములు సహజమని తెలిపారు. ఎవరూ బాధ పడవద్దు, అధైర్యపడొద్దు అండగా ఉంటానని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు ధైర్యం చెప్పారు.

## ప్రమాణ స్వీకరణ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలి

**– కాంగ్రెస్ పార్టీ నాయకులు జినుకల ప్రభాకర్**



రామన్నపేట, డిసెంబర్ 06(తీన్మార్ న్యూస్): నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే గా వేముల వీరేశం గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి నకిరేకల్ అసెంబ్లీ ఎన్నికల కోఆర్డినేటర్, రామన్నపేట మాజీ జెడ్పిటిసి సభ్యులు జినుకల ప్రభాకర్ కృతజ్ఞతలు తెలిపారు. నకిరేకల్ నియోజకవర్గ వ్యాప్తంగా వేముల వీరేశమును హక్కున చేర్చుకొని తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధిక భారీ మెజార్టీ అందించిన నియోజకవర్గ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గురువారం హైదరాబాద్లో నిర్వహించనున్న ప్రమాణ స్వీకార కార్యక్రమానికి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

## రేవంత్ రెడ్డికి వేముల వీరేశం కు శుభాకాంక్షలు

**– కాంగ్రెస్ పార్టీ నాయకులు కునూరి సాయి కుమార్ గౌడ్**



రామన్నపేట, డిసెంబర్ 06(తీన్మార్ న్యూస్): తెలంగాణ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చెయ్యబోతున్న ఎనుముల రేవంత్ రెడ్డికి, నకిరేకల్ ఎమ్మెల్యేగా వేముల వీరేశానికి బోగారం గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త కూనురి సాయికుమార్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధిక భారీ మెజార్టీ అందించిన నియోజకవర్గ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గురువారం హైదరాబాద్ లో నిర్వహించనున్న ప్రమాణ స్వీకార కార్యక్రమానికి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

## వీరేశమును భారీ మోజార్టీతో గెలిపించిన వారికి కృతజ్ఞతలు

**– నాయకులు గుండాల సతీష్**



రామన్నపేట, డిసెంబర్ 06(తీన్మార్ న్యూస్): సిపిఐ, టిడిపి, టీజేఎస్ బలపరిచిన నకిరేకల్ కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి వేముల వీరేశం గెలుపుకి సహకరించిన ప్రతి నాయకులకు, అహర్నిశలు శ్రమించిన పార్టీ నాయకులకు కార్యకర్తలకు యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు గుండాల సతీష్ గౌడ్ పేరు పేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అమరవీరులు కలలు కన్నా తెలంగాణ ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని రాష్ట్ర ప్రజలు కోరుకున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీకి ప్రజలు బహుమతిగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మెజారిటీ ఇచ్చారని తెలిపారు.

## జాల గ్రామంలో అంబేద్కర్ వర్ధంతి



రాజాపేట, డిసెంబర్ 06(తీన్మార్ న్యూస్): భారతరాజ్యాంగ నిర్మాతగా దేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నత కీర్తి శిఖరం, భారతరత్న డాక్టర్.బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జాల గ్రామంలో బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ వెంకటేష్, కిష్టయ్య, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు

**– మల్లెపూల శ్రీకాంత్**



మేడ్చల్,జవహర్ నగర్, డిసెంబర్ 06(తీన్మార్ ప్రతినిధి): మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అంబేద్కర్ సెంటర్లో బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జవహర్ నగర్ లోని అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ యావత్ ప్రపంచం గర్వించదగిన ముఖ్యుడు మన డాక్టర్ అంబేద్కర్ అని, భారతదేశంలో అన్ని రకాల వ్యవస్థలకు రూపకల్పన చేశాడని మన దేశాన్ని ప్రపంచానికి ఆదర్శంగా నిలిపాడని, ప్రముఖ న్యాయవాది అని మంచి ఆర్థిక వేత్త అని రాజ్యాంగ శిల్పి అని అంతకంటే గొప్ప సంఘసంస్కర్త అని అంటరానితనాన్ని,కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారని శ్రీకాంత్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, మహనీయుల కమిటీ అధ్యక్షుడు మండల సురేందర్, ప్రజా సంఘాల నాయకులు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ మిత్ర మండలి 2017 ఆర్థిక సహాయం



యాచారం, డిసెంబర్ 06(తీన్మార్ న్యూస్): యాచారం మండలం, మేడిపల్లి నక్కర్థ గ్రామ నిరుపేద కుటుంబానికి చెందిన గేరే స్వరూప కీర్తి శేషులు మహేందర్ కుమార్తె మానస వివాహానికి వైఎస్సార్ మిత్ర మండలి తరపున రూ.10000/- రూపాయలు, 50 కిలోల బియ్యం ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు, యువతి, యువకులకు వైఎస్సార్ మిత్ర మండలి తరపున ఎల్లప్పుడు సహాయం చేస్తాం అని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముచ్చర్ల సంపత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కున్ రెడ్డి అచ్చిరెడ్డి, గ్రామ అధ్యక్షుడు కందుకూరి బాల్ రాజు, వార్డ్ సభ్యులు దెంది మధు, గోదాస్ శేఖర్, తాండ్ర మహేష్, జమ్మ గుండాలు, సంగం మధు, నల్లోల చంద్రయ్య, గణేష్, పోలె జంగయ్య, బాండ రాజు, చేగురి శంకర్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ముచ్చర్ల మహేష్, వన్నాడపు శ్రీకాంత్, ముచ్చర్ల ప్రకాశ్, జంగయ్య, కందుకూరి యాదగిరి, మంద మహేష్ అనిల్, తరుణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వైఎస్సార్ మిత్ర మండలి అభిమానులు వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి





ఆలేరు, డిసెంబర్ 06(తీన్మార్ న్యూస్): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని బుధవారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలేరులో మాజీ ఎంపీటీసీ పిక్క శ్రీనివాస్, కొలనుపాకలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గొట్టం విజయేందర్ రెడ్డి, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు జంగస్వామి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం సిద్ధులు, బండ వీర మల్లయ్య, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు గంధం వల్ల చరణ్, గడ్డం నాగరాజు, బలెపు సంపత్, వార్డు సభ్యులు, వివిధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీ ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలు

**– పెద్ద అంబర్ పేట్ లో నివాళులు**

**– అర్పించిన బిఎస్పి నాయకులు**



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 06 (తీన్మార్ న్యూస్): అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలను ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బిఎస్పి నాయకులు నివాళులు అర్పించి ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇబ్రహీంపట్నం అసెంబ్లీ అధ్యక్షులు గ్యార మల్లేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన కుటుంబం సమాధి అవుతున్నా లెక్క చెయ్యకుండా మాకోసం మమ్మల్ని మనుష్యులు గా గుర్తించడం కోసం మీరు చేసిన పోరాటంతో మాకు హక్కులు, రిజర్వేషన్ లు, విద్యా, వైద్యం, ఉద్యోగాలు, వ్యాపారాలు చేస్తూ కూడా కనీసం మీరు ఇచ్చిన ఓటునీ మీ ఆశయాల కోసం సాటుగా వెయ్యని మూరు?లు ఉన్నన్ని రోజులు మిమ్మల్ని ఇంకా చంపుతునే ఉంటారు అంబేద్కర అని, ఆవేదన వ్యక్తం చేశారు. మీ ఆశయాలు ప్రస్తుతానికి ఓడిపోవచ్చునేమే కానీ, నీవిచ్చిన జీవితాన్ని జీవిస్తూ, జీవితాంతం నిన్ను స్మరించుకుంటూ, నీ ఆశయ సాధన కోసం కృషి చేస్తామని ప్రమాణం చేశారు. నీ గుండెల్లో దమ్ము,నీ ఒంట్లో సత్తా ఉంటే తన కుటుంబాన్ని చంపుకుని నిన్ను మనిషిగా చేసిన బాబాసాహెబ్ అంబేద్కర్ కోరుకున్న ఆశయాల కోసం పని చెయ్యండని ఆధిపత్య పార్టీలకు పని చేసే చెంచాలకు సవాల్ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో అసెంబ్లీ కార్యదర్శి యంజాల ప్రహ్లాద్, అబ్దుల్లాపూర్ మెట్ మండల అధ్యక్షుడు చిత్రం కృష్ణ, బీఎస్పీ ఐటి సెల్ అసెంబ్లీ కన్వీనర్ ఎర్ర కార్తిక్, 5వ వార్డ్ ఆర్గనైసింగ్ సెక్రటరీ డొప్ప తరుణ్, మాధవ్, చిత్రం బలరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# బీర్లకు మంత్రి పదవి ఇవ్వాలి

**– బొంతు సుధాకర్**



రాజాపేట, డిసెంబర్ 06(తీన్మార్ న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా నుండి ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిచిన బీర్ల ఐలయ్య కి తెలంగాణ క్యాబినెట్లో చోటు కల్పించాలని యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల ఓబీసీ సెల్ పక్షాన, బడుగు బలహీన వర్గాలకు చెందిన బీర్ల ఐలయ్య ఆలేరు నియోజకవర్గంలో సుమారు 50 వేల మెజార్టీతో గెలుపొందిన బిర్లా ఐలయ్య మంత్రివర్గంలో చోటు కల్పించాలని రాజాపేట ఓబీసీ సెల్ పక్షాన కోరారు. బుధవారం రాజాపేట మండలం చల్లూరు గ్రామంలో సుధాకర్ మీడియాతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఓబిసి సెల్ మండల అధ్యక్షులు బొంత సుధాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, శార నవీన్, బొడ్డు సురేష్, బొంత రాజు, గుజ్జుక ఉపేందర్, సట్ట శ్రీకాంత్, పల్లెపాటి స్వామి, ఓబిసి శాఖ అధ్యక్షులు నంగునూరు నరేష్, బిర్లా యువసేన అధ్యక్షులు చాడ బంగారు, ఎన్ఎస్యుఐ అధ్యక్షులు బడే రేవంత్, వర్కల కార్తీక్, బడే అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ దొండపాటి శ్రీనివాస్ రెడ్డి కి ఘనంగా జోహార్లు



నేరేడుచర్ల, డిసెంబర్ 06(తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల సిపిఎం పార్టీ టౌన్ కమిటీ సభ్యులు అమరజీవి కామ్రేడ్ దొండపాటి శ్రీనివాస్ రెడ్డి ఈరోజు తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందారు. వారి పార్థివ దేహానికి సిపిఎం పార్టీ నేరేడుచర్ల టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ టౌన్ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్ మాట్లాడుతూ కామ్రేడ్ శ్రీనివాస్ రెడ్డి చదువుకునే రోజుల్లో ఎస్ఎఫ్ఐ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించాడని కాలేజీ రోజుల్లో ఎస్ఎఫ్ఐ ఉద్యమాన్ని అభివృద్ధి చెందడంలో నేరేడుచర్ల లో కీలకపాత్ర పోషించాడని అన్నారు. రాజీవ్ గాంధీ మరణించిన సందర్భంగా నేరేడుచర్ల జరిగిన ఘర్షణలో కామ్రేడ్ శ్రీనివాసరెడ్డి 3 నెలలు సిపిఎం పార్టీ కోసం జైలు జీవితాన్ని గడిపారని ఆయన అన్నారు. పాత నేరేడుచర్ల లో సిపిఎం పార్టీ అభివృద్ధి కొరకు వారి కుటుంబం ఎంతో కృషి చేశారని ఆయన అన్నారు. ప్రస్తుతం సిపిఎం పార్టీ సభ్యుడుగా నేరేడుచర్ల పట్టణ కమిటీ సభ్యులుగా కొనసాగుతూ అనారోగ్యంతో మరణించడం వారి మృతి నేరేడుచర్ల సిపిఎం పార్టీకి తీరని లోటని ఆయన అన్నారు. కామెడీ శ్రీనివాస్ రెడ్డి ఆశయాన్ని ముందుకు తీసుకొని పోయేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. వారికి జోహార్లు అర్పించిన వారిలో సిపిఎం నాయకులు కుంకు తిరుపతయ్య, సిపిఎం 8 వార్డు కౌన్సిలర్ కొదమగుండ్ల సరిత, ఆనిగంటి మీనయ్య, నీల రామ్మూర్తి, ఎడ్ల సైదులు, ఎస్కె ఆసిస్, శ్రీను, చిన్న శ్రీను, నూకల కిరణ్ రెడ్డి, విశ్వనాథం, కోదాటి సైదులు, గుర్రం ఏసు, పొనుగోటి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జీవితం స్ఫూర్తిదాయకం

**సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్**



మహబూబాబాద్, డిసెంబర్ 06 (తీన్మార్ న్యూస్): సామాజిక, స్వేచ్ఛ, సమానత్వంతో పాటు అణగారిన వర్గాల అభ్యున్నతి, దేశంలోని భవిష్యత్తు తారలకు మార్గం చూపిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జీవితం స్ఫూర్తిదాయకమని మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా బుధవారం మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి తస్లీమా పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తస్లీమా మాట్లాడుతూ అధునాతన వ్యవస్థలో అందరికీ సమానమైన విద్య,ఆర్థిక, రాజకీయ సామాజిక సమానత్వాన్ని అందించిన గొప్ప మహనీయుడని, మనం సమాజంలో ఇంత స్వేచ్ఛగా జీవిస్తున్నామంటే ఇదంతా అంబేద్కర్ మనకిచ్చిన గొప్పవరమని తస్లీమా అన్నారు, ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది రాజేష్, మధు, అనిత, మర్తమ్మ, రిజిస్ట్రేషన్ దారులు, తదితరులు ఉన్నారు.

# బీర్ల అయిలయ్య కు మంత్రివర్గం లో స్థానం కల్పించాలి

**– యాదాద్రి భువనగిరి జిల్లా కురుమ సంఘం**



భువనగిరి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 06(తీన్మార్ న్యూస్): ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గం నుండి యాభై వేల మెజారిటీతో విజయం సాధించిన బీర్ల అయిలయ్య కు నూతన మంత్రివర్గంలో స్థానం కల్పించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు గవ్వల నర్సింహులు, భువనగిరి జెడ్పీటీసీ సుబ్బూరు బీరు మల్లయ్య లు డిమాండ్ చేశారు. బుధవారం భువనగిరి జిల్లా కేంద్రంలోని ఎస్వీ హోటల్ లో జరిగిన జిల్లా కురుమ సంఘం సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోని కురుమ సామాజిక వర్గానికి చెందిన నాయకులు బీర్ల అయిలయ్య ను అత్యధిక మెజారిటీతో గెలిపించిన ఆలేరు ప్రజలకు సమావేశంలో వారు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోని కురుమ సామాజిక వర్గం నుంచి కాంగ్రెస్ పార్టీలో ఏకైక ఎమ్మెల్యే గా గెలుపొందిన బీర్ల అయిలయ్య కు మంత్రి పదవి ఇవ్వడం ద్వారా బీసీ లకు న్యాయం జరుగుతుందని వారన్నారు. బీర్ల అయిలయ్య కు మంత్రి పదవి ఇప్పించుటకు నూతన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కృషి చేయాలని వారు కోరారు. తెలంగాణ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి గా ప్రమాణస్వీకారం చేస్తున్న ఎనుముల రేవంత్ రెడ్డి కి జిల్లా కురుమ సంఘం ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపారు. ఈనెల 7 న జరిగే ప్రమాణస్వీకారం కార్యక్రమంలో కురుమలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జూకంటి రవీందర్, రాష్ట్ర కార్యదర్శి డోకె బాలకృష్ణ, యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య, జిల్లా ఉపాధ్యక్షులు పేరపు రాములు, జూనా సత్యనారాయణ, మదర్ డైరీ మాజీ డైరెక్టర్ కళ్ళెపల్లి శ్రీశైలం, భువనగిరి పట్టణ అధ్యక్షులు మోటె సత్యనారాయణ, తుర్కపల్లి మండల అధ్యక్షులు గుండా భాస్కర్, నాయకులు కంకల కిష్టయ్య, ఎడవెల్లి పర్వతాలు, సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి దిక్సూచి అంబేడ్కర్

**– వర్ధంతి సందర్భంగా నివాళులు**



భువనగిరి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 06(తీన్మార్ న్యూస్): ప్రపంచ మేధావి, భారత జాతి వైతాళికుడు, విజ్ఞాన గని, విశ్వ విజేత, డా బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి వర్ధంతి సందర్భంగా కక్కిరేణి గ్రామంలో ఘనంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త వేముల సైదులు పాల్గొని వారు మాట్లాడుతూ…"కులం పునాదుల మీద మీరు దేనిని సాధించలేరు. ఒక జాతిని నిర్మించలేరు, ఒక నీతిని నిర్మించలేరు. "అందుకే ఆయన కలలుగన్న "కుల రహిత" సమాజం కొరకు పోరాడడమే మనం ఆయనకు ఇచ్చే గౌరవం. అంతరాలు లేని భారతీయ సమాజం కోసం పరితపించి, భారత రాజ్యాంగ రూపకల్పన చేసి అందరికీ ఓటు హక్కు కల్పించి, అసమానతలు అంటరానితనంపై మన కోసం మన పిల్లల కోసం నిరంతరం పోరాడి అంబేద్కర్ తన నలుగురు పిల్లల పోగొట్టుకొని నిరంతరం మనకోసమే ఆలోచించి ప్రాణమిడిచిన మహానేత ఆయన అందరివాడు కాబట్టి ప్రతి ఒక్కరూ మహానుభావుడి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సోమనబోయిన ఆదినారాయణ, కన్నెబోయిన జగన్, అంజనేయులు, నల్ల శ్రీనివాస్, సాలయ్య, నడిగోటి నరసింహ, వేముల చంద్రయ్య, ఈదులకంటి శివకుమార్, నల్ల మహేష్, మహిళలు కట్ట సుశీల, బొడ మాతమ్మ, వేముల జయమ్మ, ఇందిరమ్మ కవిత, ముత్తమ్మ, యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67 వ వర్ధంతి

**– చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన బీఎస్పీ రామన్నపేట మండల కమిటీ**



రామన్నపేట, డిసెంబర్ 06(తీన్మార్ న్యూస్): మండల కేంద్రంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 67 వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి బహుజన్ సమాజ్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మేడి సంతోష్ మాట్లాడుతూ ప్రపంచం గర్వించదగిన ప్రముఖులలో ముఖ్యుడు మన అంబేద్కర్ అని, భారతదేశంలో ఉన్న అన్ని రకాల వ్యవస్థలకు రూపకల్పన చేసి మన దేశాన్ని ప్రపంచానికి తెలిసేలా చేసిన మహోన్నత వ్యక్తి మన అంబేద్కర్ అని, రాజ్యాంగ శిల్పి,ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త. ఇతను అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారు. స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, భారతరత్న, ఎవరి కుల వృత్తిని వారు అనుసరించడం వల్ల ఎటువంటి పోటీ లేని ఆర్థిక వ్యవస్థ భారత సమాజంలో ఉన్నదని ఆయన సమర్థించాడు. అంటరానివారుగా భావిస్తున్న కులాల వారు తమ ఆత్మగౌరవాన్ని త్యాగం చేస్తూ సమాజం బాగు కోసం తాము చేసే వృత్తులను చేస్తున్నారని, అటువంటి వారిని ఇతర వర్ణముల వారందరూ గౌరవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నకిరేకంటి నరసింహ, కార్యదర్శి ఏర్పుల కృష్ణ, తుమ్మలగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు రాజలింగం, భోగారం గ్రామ శాఖ అధ్యక్షులు మేడి నరేష్, శోభనాద్రిపురం గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్ర నరేష్, ఎర్ర శివ, నాన్నెపాక రామ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి ను సీఎం గా ప్రకటించడం హర్షణీయం

**– టిపిసిసి మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ ఉద్దీన్ గౌరీ తాహెర్**



భువనగిరి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 06(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ అధిష్టానం ముఖ్యమంత్రి గా ప్రకటించడం తో ముస్లిం మైనార్టీల తరుపున టిపిసిసి మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ ఉద్దీన్ గౌరీ తాహెర్ హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లో రావడానికి ముఖ్య భూమిక పోషించిన ముస్లిం మైనారిటీ లకు ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రంలో జరిగిన శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడానికి కీలక పాత్ర పోషించిన పిసిసి అధ్యక్షుడు ఎనుముల రేవంత్ రెడ్డి ని ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడానికి కీలక పాత్ర పోషించిన ముస్లిం మైనారిటీ సమాజానికి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ వారికి రుణపడి ఉంటామని ఎల్ల వేళల పార్టీ తరపున వారిని ఆదుకుంటామని అన్నారు. కష్టపడి పని చేసి కాంగ్రెస్ పార్టీ ని అధికారంలో తేవడానికి కృషి చేసిన రేవంత్ రెడ్డి ని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే గుర్తించి ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించడం జరిగింని అన్నారు. కష్టపడితే పదవులు వెతుక్కుంటూ వస్తాయని అందరు కూడ అదే బాటలో నడవాలని అన్నారు. ఏ విధంగా అయితే కష్టకాలంలో ఉన్న పార్టీను ముందుండి నడిపించి అధికారంలో తీసుకొచ్చారని రాబోయే రోజులలో కూడా తెలంగాణ రాష్ట్రానికి అభివృద్ధి దిశలో తీసుకుపోతారని ఆశాభావం వ్యక్తం చేస్తూ ఈ సందర్భంగా కాబోయే ముఖ్యమంత్రి కి క్యాబినెట్ మంత్రులకు విజయ సాధించిన శాసనసభ్యులకు హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.

# బాలుడు అదృశ్యం

జవహర్ నగర్, డిసెంబర్ 06(తీన్మార్ న్యూస్): ఇంట్లోంచి బయటకు వెళ్లిన బాలుడు అదృశ్యం అయిన ఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సర్కిల్ ఇన్స్పెక్టర్ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం జవహర్ నగర్ లోని బీరప్ప గడ్డలో నివాసముంటున్న బండారి సుధాకర్ భార్య ఇద్దరు పిల్లలతో కలిసి నివాసం ఉంటున్నారు. పెద్ద కుమారుడు బండారి రాహుల్ (12) స్థానికంగా ఏడవ తరగతి చదువుతున్నాడు. ఈనెల 6వ తేదీన ఉదయం ఇంట్లో నుంచి సెల్ ఫోన్ తీసుకొని బయటకు వెళ్లి ఇంతవరకు తిరిగి రాలేదు, దీంతో రాహుల్ ఆచూకీ కోసం చుట్టుపక్కల వెతికిన ఆచూకీ తెలియలేదు దీంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు లోనై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# బీర్ల ఐలన్నకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలి

## – రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం నేత జూకంటి ప్రవీణ్ కుమార్ డిమాండ్




భువనగిరి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 06(తీన్మార్ న్యూస్): తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ద్వారానే సామాజిక న్యాయం సాధ్యమని నమ్మి యావత్ తెలంగాణలోని బడుగు బలహీన వర్గాల ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి పట్టంకట్టి పూర్తిస్థాయి మెజారిటీ అందించిన నేపథ్యంలో ఆలేరు ఎమ్మెల్యే బీసీ బిడ్డ బీర్ల ఐలయ్యకు తెలంగాణ మంత్రివర్గంలో స్థానం కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ బుధవారం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఏకైక బీసీ అభ్యర్థి బిర్లా ఐలయ్యకు ఆలేరు ప్రజలు ఆలేరు చరిత్రలోనే కనువిని ఎరుగని రీతిలో భారీ మెజారిటీ అందించి కాంగ్రెస్ పార్టీకి కానుకగా అందించారన్నారు. జనాభా ప్రకారం బీసీలకు మంత్రివర్గంలో 50 శాతం అవకాశాలు కల్పించాలని పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ నేతలు డాక్టర్ ఎలేందర్, డాక్టర్ బర్ల మహేందర్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాత 67వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి



## బీఎస్పి రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్

హైదరాబాద్, డిసెంబర్ 06 (తీన్మార్ న్యూస్): భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ట్యాంక్ బండ్ వద్ద డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మహా పరినిర్వాణ్ దివాస్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలకు పౌర హక్కులు,స్వేచ్ఛ, సమానత్వం, సమన్యాయంతో కూడిన విస్తృతమైన రాజ్యాంగాన్ని అందించడానికి ఆయన చేసిన నిర్విరామ కృషి యావత్ దేశం ఎప్పటికీ మరువలేనిదని కొనియాడారు. ఈ మేరకు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పోస్ట్ చేశారు.

# నిర్మల్ జిల్లాలో పూర్తయిన సాగు నమోదు

నిర్మల్, : పంటలకు మద్దతు ధర, మా ర్కెటింగ్ సదుపాయం కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఏటా ఆన్‌లైన్‌లో పంటల నమోదు కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహిస్తున్నది. వానకాలంతో పాటు యాసంగిలో రైతులు సాగు చేసిన పంటల వివరాలను వ్యవసాయ శాఖ సిబ్బంది ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నా రు. కాగా యాసంగి పంటలకు సంబంధించి నిర్మల్ జిల్లాలో నిర్వహించిన నమోదు ప్రక్రియ ఇప్పటికే 100 శాతం పూర్తి కాగా, క్షేత్ర స్థాయి సిబ్బంది పంటల సాగు వివరాలను పక్కాగా నమోదు చేశారు. జిల్లా వ్యాప్తంగా 2,63,631 ఎకరాల్లో రైతులు వివిధ రకాల పంటలను సాగు చేసినట్లు గుర్తించారు. సాగునీటి వనరులు పుష్కలంగా ఉండడంతో గతేడాది యాసంగి కంటే ఈ యేడు సాగు విస్తీర్ణం కొంత మేరకు పెరిగింది. గత యాసంగిలో జిల్లా రైతులు 2,45,178 ఎకరాల్లో పంటలను సాగు చేయగా, ఈ సారి 2,63,631 ఎకరాల్లో పంటలు వేశారు. గతేడాది కంటే 18,453 ఎకరాల్లో అదనంగా సాగు చేశారు. అధికారులు సైతం ఈ యాసంగిలో 2.40 లక్షల నుంచి 2.50లక్షల ఎకరాల్లో పంటలు సాగవుతాయని ముందుగా అంచనా వేశారు. లక్ష్యానికి మించి పంటలు సాగవుతుండడంతో అందుకనుగుణంగా అధికారులు పంటలను కాపాడుకునేందుకు చేపట్టాల్సిన స స్యరక్షణ చర్యలపై రైతులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నా రు. ఈ యాసంగిలో అధికంగా వరి, మక్క, శనగ పంటల సాగుకే రైతులు మొగ్గు చూపారు. జిల్లాలో మొత్తం 79 వ్యవసాయ క్లస్టర్లు ఉండగా, ఆయా క్లస్టర్ల పరిధిలోని ఏఈవోలు సర్వే నంబర్ల వారీ గా ఏ పంట వేశారో వివరాలను నమోదు చేశారు. కాగా ఈ యాసంగిలో 2,63,631 ఎకరాల్లో వివిధ పంటలను సాగు చేయగా, ఇందులో వరి 1,00,846 ఎకరాలు, మక్క 82,759 ఎకరాలు, శనగ 67,413 ఎకరాల్లో సాగు చేశారు. వీటితో పాటు జొన్న 6,355, గోధుమ 629, ఎర్ర జొన్న 273, పల్లీలు 122, ఆవాలు 454, కుసుమ 107, నువ్వులు 3977, పొద్దు తిరుగుడు 305, పె సర 90 ఎకరాల్లో సాగు చేశారు. నిర్మల్ జిల్లా పరిధిలోని 19 మండలాల్లో 79 ఏఈవో క్లస్టర్లు ఉన్నాయి. ప్రతి క్లస్టర్‌లో 5వేల ఎకరాలకు ఒక వ్యవసాయ విస్తీర్ణాధికారిని ప్రభుత్వం నియమించింది. వీరు జిల్లా వ్యాప్తంగా 79 క్లస్టర్లలో ప్రతి రోజూ పంటల సాగు వివరాలను నమోదు చేశారు. యాసంగి సీజన్ ప్రారంభం నుంచి ఏ పంటలు ఎంత విస్తీర్ణంలో సాగు చేశారన్నది ఏఈవోలు ఇప్పటికే నమోదు చేశారు. అంతేకాకుండా ప్రతీ సర్వే నంబర్‌లోని సబ్ డివిజన్‌లలో రైతు పేరు, భూమి విస్తీర్ణం, ఏ పంట ఎంత విస్తీర్ణంలో సాగు చేశారనే వివరాలు పక్కాగా సేకరించారు. ఇలా సేకరించిన వివరాలను రైతుబంధు ఆన్‌లైన్ యాప్‌లో ఏఈవోలు అప్‌లోడ్ చేశారు. దిగుబడి ఎంత వస్తుందనేది పక్కాగా అంచనా వేసేందుకు ఈ పంటల సాగు వివరాల సేకరణ ఉపయోగపడనున్నది. ఫలానా పంట ఎంత మొత్తంలో ఉత్పత్తి అవుతున్నదని తెలుసుకోవడంతో పాటు సంబంధిత వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం క ల్పించడం, కొనుగోలు కోసం ప్రణాళికలు సిద్ధం చేయడానికి ఈ వివరాల సేకరణ దోహదపడనున్నది. అందుకనుగుణంగా కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, ఆర్థిక వనరులు సమకూర్చుకోవడం, అవసరమైన మేరకు



గన్నీ బ్యాగులు తెప్పించడం వంటివి చేస్తారు. యాసంగి సీజన్‌లో జిల్లా వ్యాప్తంగా రైతు లు వేసిన పంటల వివరాలను పూర్తిగా సేకరిం చాం. పంటల వివరాలను ఆన్‌లైన్ పోర్టల్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేశాం. గతేడాది కంటే ఈ సారి సాగు విస్తీర్ణం పెరిగింది. ఈ సారి వానలు సమృద్ధిగా కురియడం, నాణ్యమైన కరెంటు సరఫరా, పెట్టుబడి సహాయం అందడం వల్ల సాగు విస్తీర్ణం పెరిగింది. క్షేత్ర స్థాయిలో సేకరించిన వివరాల ఆధారంగానే రాష్ట్ర ప్ర భుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుంది. ఇప్పటికే కొన్ని చోట్ల శనగ పంట దిగుబడులు మార్కెట్‌కు వస్తున్నాయి. ముథోల్, తానూర్, బాసర, కుభీర్, భైంసా మండలాల పరిధిలో కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి.

# వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం



నేరేడుచర్ల, డిసెంబర్ 06(తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధి నరసయ్య గూడెం5 ఐదో వార్డు ఆరోగ్య సమస్యతో బాధపడుతున్న వ్యక్తి నూకపంగు సైదులు వైద్య ఖర్చులకు నరసయ్య గూడెం యువత మరియు గ్రామ ప్రజలు వైద్య ఖర్చులకు రూ.36,0000/- రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. యువకులు మాట్లాడుతూ మరెన్నో సామాజిక సేవలు చేయడానికి ముందుంటామన్నారు. ఈ కార్యక్రమానికి పాల్గొని నరసయ్యగూడెం ఆర్థిక సాయం అందజేసిన వారిలో పేరం సైదులు కూరపాటి శ్రీను, నన్నే పంగ నాగరాజ్, మధు, ధనుష్, ఉపేందర్ భిక్షం రామకృష్ణ, రమేష్ సందీప్, మన్యం వెంకన్న, వంగాల రవి, మాధవరెడ్డి, మరికొందరు కూడా ఆర్థిక సాయం అందించారు.

# పక్కదారి పడుతున్న సీఎంఆర్ బియ్యం




ఆసిఫాబాద్: రైతులు పండించిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేసిన ప్రభుత్వం వీటిని బియ్యంగా మార్చడానికి మిల్లర్లకు ఇస్తోంది. ఈ బియ్యాన్ని గడువులోగా మిల్లర్లు మర ఆడించి పౌర సరఫరా సంస్థల ద్వారా ఎఫ్‌సీఐ, స్టేట్ ఫుడ్ కార్పొరేషన్‌కు అప్పగించాలి. ఈ క్రమంలో భారీగా వడ్లు, బియ్యం పక్కదారి పడుతున్నాయి. అధికారుల తనిఖీలు మొక్కుబడిగా సాగడంతో భారీ స్థాయిలో బియ్యం రీసైక్లింగ్ దందా నడుస్తోంది. ముందస్తు సమాచారం మేరకు అధికారులు బుధవారం రాత్రి లారీలో తరలిస్తున్న వడ్లను కాగజ్‌నగర్ పట్టణంలో పట్టుకున్న తీరుకు ఇందుకు నిదర్శనంగా నిలుస్తోంది. ఈ ఘటనపై సివిల్ సప్లై అధికారులు విచారణ చేస్తున్నారు. జిల్లాలో మహిళా సంఘాలు, సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏటా వడ్లను కొనుగోలు చేస్తున్నారు. కాగజ్‌నగర్ డివిజన్ పరిధిలో ఉన్న 20 మిల్లులకు ఈ వడ్లను ఇస్తున్నారు. నిర్ణీత గడువులోగా క్వింటాలుకు 67 కిలోల బియ్యాన్ని మిల్లర్లు ప్రభుత్వానికి అందించాలి. ఇక్కడే అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. రేషన్ బియ్యం సేకరించి వాటినే సీంఎఆర్ బియ్యంగా అప్పగిస్తున్న మిల్లర్లు, ప్రభుత్వం ఇచ్చిన వడ్లను మర ఆడించి, కొన్ని చోట్ల మర ఆడించక బయట విక్రయించి భారీగా లబ్ధి పొందుతున్నారు. ఈ తంతుకు కొందరు అధికారులు సైతం సహకరిస్తుండడంతో అక్రమాలకు అడ్డు లేకుండా పోతోంది. జిల్లాలో 2022 నవంబరులో బియ్యం కుంభకోణం వెలుగుచూసింది. ఆసిఫాబాద్ పౌర సరఫరాశాఖ గోదాంలో నవంబరు నెలలో 8,399 క్వింటాళ్ల బియ్యం పక్కదారి పట్టింది. డీఎస్ఓ, గోదాం ఇన్‌ఛార్జిపై కేసు నమోదు చేశారు. బియ్యం ఇప్పటివరకు తిరిగిరాలేదు. కాగజ్‌నగర్ పట్టణంలో పట్టుకున్న వడ్ల లారీ కౌటాల ప్రాంతం నుంచి వచ్చినట్లుగా సమాచారం. జిల్లాలో 2021–22 రబీ సీజన్‌కు సంబంధించి 15,582 మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లర్లకు అప్పగించగా.. 10,600 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యం రావాలి. ఇప్పటి వరకు 5,900 మెట్రిక్ టన్నుల బియ్యం మాత్రమే వచ్చాయి. మరో 4,700 మెట్రిక్ టన్నుల బియ్యం రావాల్సి ఉంది. 2022–23 ఖరీఫ్ సీజన్‌కు 26,410 మెట్రిక్ టన్నుల బియ్యం మిల్లర్లకు ఇవ్వగా.. 14, 345 మెట్రిక్ టన్నులు రావాల్సి ఉంది. లారీలో తరలిస్తున్న వడ్లను రెవెన్యూ అధికారులు కాగజ్‌నగర్ పట్టణంలో పట్టుకున్న విషయం తెలిసిందే. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 10 టైర్ల లారీలో 22 మెట్రిక్ టన్నుల సరుకులు మాత్రమే ఎగుమతి, దిగుమతి చేయాలి. ప్రస్తుతం ఆ లారీలో 27 మెట్రిక్ టన్నుల ధాన్యం బస్తాలున్నాయి. ఓవర్ లోడ్ పేరిట ధాన్యం రవాణా చేస్తున్న ఆ లారీపై కేసు నమోదు చేయాలని అసోసియేషన్ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. పట్టుకున్న లారీపై కాగజ్‌నగర్ తహసీల్దార్ ప్రమోద్‌కుమార్‌ను సంప్రదించగా.. సుల్తానాబాద్‌కు వెళుతున్న వడ్ల లారీని స్వాధీనం చేసుకుని పోలీస్‌స్టేషన్‌లో అప్పగించామన్నారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన సివిల్ సప్లయి అధికారులు విచారణ చేపట్టారు. వివరాలు వెల్లడించేందుకు నిరాకరించారు. ఉన్నతాధికారులకు నివేదిక సమర్పిస్తామని సమాధానమిచ్చారు. వడ్ల లారీ ఏ రైస్‌మిల్ నుంచి ఎటు వెళ్తుంది అనే కోణంలో విచారణ చేస్తున్నాం. పూర్తి వివరాలు శుక్రవారం వెల్లడిస్తాం. అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటాం.

# ఏడేళ్లుగా పూర్తికాని మోడల్ స్కూల్ హాస్టల్ బిల్డింగ్



మహాముత్తారం : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం దొబ్బలపహాడ్ మోడల్ స్కూల్ హాస్టల్ బిల్డింగ్ పనులు మధ్యలోనే ఆగిపోయాయి. ఆఫీసర్ల అలసత్వం.. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా పనులు ముందుకు సాగడం లేదు. మోడల్ స్కూల్ హాస్టల్ బిల్డింగ్ నిర్మాణం కోసం ప్రభుత్వం రాజీవ్ విద్యామిషన్ నుంచి రూ. 1.28 కోట్లు మంజూరు చేసింది. పనులకు 2016 ఏప్రిల్ 9న అప్పటి మంథని ఎమ్మెల్యే పుట్ట మధు శంకుస్థాపన చేశారు. ఏడేళ్లు గడుస్తున్నా ఇప్పటికీ పనులు కాలేదు. దీంతో స్టూడెంట్లు 15 నుంచి 30 కిలోమీటర్లు ప్రయాణించి స్కూల్‌కు వస్తున్నారు. టైంకు ఆర్టీసీ బస్సులు రాక ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించడంతో ఒక్కో స్టూడెంట్ రూ. 1000 నుంచి రూ. 1500 ఖర్చు చేయాల్సి వస్తోంది. దీంతో తమపై భారం పడుతోందని స్టూడెంట్లు, తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత ఆఫీసర్లు స్పందించి హాస్టల్ బిల్డింగ్ కంప్లీట్ అయ్యేలా చూడాలని కోరుతున్నారు. జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ ఎస్సీ కాలనీలో నిర్మిస్తున్న పీహెచ్‌సీ సబ్‌సెంటర్ నిర్మాణ పనులు నెలలు గడుస్తున్నా ముందుకు సాగడం లేదు. కాలనీలో సబ్‌సెంటర్ నిర్మాణానికి ప్రభుత్వం రూ. 20 లక్షలు మంజూరు చేసింది. 7 నెలల కింద ఎమ్మెల్యే రాజయ్య శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో సబ్‌సెంటర్ పనులు బేస్‌మెంట్ స్థాయిలోనే ఆగిపోయాయి. సబ్ సెంటర్ ప్రస్తుతం అద్దె భవనంలో నడుస్తుండడంతో సౌకర్యాలు లేక రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆఫీసర్లు స్పందించి సబ్ సెంటర్ నిర్మాణ పనులుత్వరగా పూర్తయ్యేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.


# నిజామాబాద్ జిల్లాలో రైతులకు పరిహారంపై ప్రభుత్వం మొండి చేయి



నిజామాబాద్,: అకాల వర్షాలు ఉమ్మడి జిల్లా రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. వడగళ్ల వాన బీభత్సం సృష్టించడంతో వేల ఎకరాల్లో పం టలు దెబ్బతిన్నాయి. దీంతో అప్పులు చేసి పంటలు వేసుకున్న రైతులు లబోదిబోమంటున్నారు. పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని వేడుకుం టున్నారు. ఏటా అకాల వర్షాలతో ఉమ్మడి జిల్లాలో జరిగిన పంటల నష్టంపై వ్యవసాయ శాఖ సర్వేలు చేసి నివేదికలు సమర్పిస్తు న్నప్పటికీ.. ప్రభుత్వం మాత్రం పరిహారం అందించడంలేదు.

# పోర్టిఫైడ్ బియ్యం అందించేందుకు ఏర్పాట్లు

సారంగాపూర్: ప్రజారోగ్యంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా ప్రజలందరికీ పోషకాలతో కూడిన ఆహారం అందించాలని నిర్ణయించింది. ఏప్రిల్ నుంచి రేషన్ దుకాణాల ద్వారా పోర్టిఫైడ్ బియ్యం అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నది. ఇప్పటికే అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ విద్యాలయాల్లో మధ్యాహ్న భోజనానికి పంపిణీ చేస్తున్నట్లు పౌరసరఫరాల శాఖ అధికారులు తెలిపారు. సాధారణ బియ్యం మాదిరిగా ఉండే ఈ పోర్టిఫైడ్ రైస్‌లో ఐరన్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ బీ–12 నిర్ణీత మోతాదులో ఉంటాయి. ఈ బియ్యాన్ని ఆహారంగా తీసుకుంటే గర్భిణుల్లో రక్తహీనత, చిన్నారుల్లో ఎదుగుదల లోపం, వయసుకు తగిన బరువు లేకపోవడం లాంటి లాంటి సమస్యలను అధిగమించవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. నిర్మల్ జిల్లాలో 412 రేషన్ దుకాణాల ద్వారా ప్రజలకు రేషన్ పంపిణీ చేస్తున్నారు. జిల్లాలో 412 రేషన్ దుకాణాలకు గాను 2,08,685 రేషన్ కార్డులు ఉన్నాయి. ఇందులో 6,43,420 మంది లబ్ధిదారులు ఉన్నారు. జిల్లాలో ప్రస్తుతం ఉన్న కార్డుల్లో అంత్యోదయ (ఏఎఫ్ఎస్‌సీ) కార్డులు 12,589, ఆహారభద్రత (ఎఫ్ఎస్‌సీ)కార్డులు 1,96,0,63 ఉన్నాయి. అన్నపూర్ణ (ఏఏపీ) కార్డులు 33 ఉన్నాయి. ఈ కార్డులకు ప్రతి నెలా 3465 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రాష్ట్ర సర్కారు రేషన్ దుకాణాల ద్వారా ఉచితంగా అందజేస్తున్నది. చిన్నారులు, విద్యార్థినుల్లో రక్తహీనత, పోషకాహార లోపాన్ని నివారించేందుకు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యా హ్న భోజనానికి, అంగన్‌వాడీ కేంద్రాలకు ఇప్పటికే పోర్టిఫైడ్ బియ్యాన్ని సరఫరా చేస్తున్నారు. పోర్టిఫైడ్ బియ్యంలో పోషకాలు ఉంటాయి. ఆహార పదార్థాల్లో పోషక లోపాన్ని గుర్తించిన కృత్రిమ పద్ధతి ద్వారా పోషకాలను కలిపే ప్రక్రియనే పోర్టిఫికేషన్ అంటారు. ఐరన్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ బీ–12 నిర్ణీత మోతాదులో ఉంటాయి. సాధారణ బియ్యంగా మార్చే క్రమం లో ఎక్కువగా పాలిష్



చేయడంతో తవుడు, నూక రూపంలో పోషకాలు వెళ్లిపోతాయి. ఇలాంటి ఆహారాన్ని తీసుకోవడం వల్ల ఎలాంటి పోషకాలు శరీరానికి అందవు. ఈ నేపథ్యంలో గర్భిణుల్లో రక్తహీనత, చిన్న పిల్లల్లో ఎదుగుదల లేకపోవడం, వయసుకు తగిన బరువు పెరగపోవడం లాంటివి సమస్యలు అత్యధికంగా ఉత్పన్నమవుతున్నాయి. ఇలాంటి సమస్యలను అధిగమించడానికి ఐరన్, ఫోలిక్‌యాసిడ్, విటమిన్ బీ–12 పోషకాల మిశ్ర మం కలిగిన కృత్రిమ బియ్యం తయారు చేస్తారు.

50 కిలోల సాధారణ బియ్యం బస్తాలో 500 గ్రా ముల పోర్టిఫైడ్ మిశ్రమ బియ్యాన్ని కలిపి రేషన్ దుకాణాల ద్వారా ప్రజలకు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో బియ్యంలో కావాల్సిన పోషకాలు ఉండడంతో ప్రజలు ఆరోగ్యంగా ఉండడంతో పాటు ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుంది. ఈ బియ్యం ఉపయోగించడం వల్ల రక్తహీనత నుంచి రక్షణ లభించడం, శరీరంలో అలసట తగ్గడం, చురుకుదనం పెరగడం, నెలలు నిండకుండా ప్రసవించడం, బరువు తక్కువగా పుట్టడం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉండదు.

# పరీక్షలతో సరి.. శస్త్ర చికిత్సల మాటేదీ

నారాయణపేట :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టి రెండో విడత కంటివెలుగు కార్యక్రమం జిల్లాలో మొక్కుబడిగా సాగుతోంది. పట్టణాలు, గ్రామాల్లో ఏర్పాటు చేసిన శిబిరాల్లో కేవలం కంటి పరీక్షలు చేయడం తప్ప శస్త్ర చికిత్సల మాటే లేకపోవడంతో దృష్టిలోపం ఉన్నవారు నిరుత్సాహానికి గురవుతున్నారు. అవసరం ఉన్న అందరికీ కళ్లద్దాలు కూడా అందించడం లేదని విమర్శిస్తున్నారు. కేవలం పరీక్షలు చేయడానికే ప్రత్యేక శిబిరాలు ఎందుకంటూ పెదవి విరిస్తున్నారు. జిల్లాలో ఈ ఏడాది జనవరి 18న కంటివెలుగు కార్యక్రమం ప్రారంభించారు. మొత్తం 24 శిబిరాలు ఏర్పాటు చేసి కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ సెలవు దినాలు, శని, ఆదివారాలు మినహా అన్ని పని దినాల్లో కంటి వెలుగు కార్యక్రమం కొనసాగిస్తున్నారు. దగ్గరి చూపు సమస్య ఉన్నవారికి వెంటనే అద్దాలు పంపిణీ చేస్తున్నారు. దూరపు చూపు బాధితుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. ఒక్కో శిబిరంలో రోజుకు 120 నుంచి 140 మందికి పరీక్షలు చేస్తున్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 1,21,353 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. వారిలో 15,958 మందికి రీడింగ్ అద్దాలు పంపిణీ చేయగా.. దూరపు చూపు ఉన్న 9,642 మందికి కళ్లద్దాల కోసం ఆన్‌లైన్‌లో సి ఫార్సు చేశారు.

# గ్రామాల్లోనూ సకల సౌకర్యాలు

భైంసా : భైంసా మండలం కామోల్ గ్రామంలో రూ.కోటితో నిర్మించిన విద్యుత్ సబ్‌స్టేషన్‌నుముథోల్ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి, కలెక్టర్ వరుణ్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ పట్టణాలు, గ్రామాలకు నిరంతర విద్యుత్ సరఫరా చేయడమే ధ్యేయంగా సబ్‌స్టేషన్ల నిర్మాణాలకు నిధులు మంజూరుచేస్తున్నారన్నారు. గతంలో తరచూ విద్యుత్ సరఫరా నిలిచిపోయేదని, లో వోల్టేజీతో వినియోగదారులు అవస్థలు పడేవారని పేర్కొన్నారు. కానీ, ఇప్పుడు అలాంటి పరిస్థితి లేకుండాపోయిందని స్పష్టం చేశారు. ఉప కేంద్రాల ఏర్పాటుతో లోవోల్టేజీ, బ్రేక్‌డౌన్ సమస్యలు తీరిపోతు న్నాయని పేర్కొన్నారు. అనంతరం గ్రామంలో రూ.16 లక్షలతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని ప్రారంభించారు. ఇక్కడ మాట్లాడుతూ.. పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం ఆరోగ్య ఉపకేంద్రాలు, బస్తీ దవాఖానలను నిర్మిస్తున్నదని చెప్పారు. ప్రస్తుతం నిర్మిస్తున్న ఆరోగ్య కేంద్రాలను అన్ని సౌకర్యాలతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో రూ.కోటితో నిర్మించిన పోచమ్మ, మహాలక్ష్మి ఆలయాలను మంత్రి అల్లోల ప్రారంభించారు. ఇక్కడ మంత్రి, ఎమ్మెల్యే, కలెక్టర్‌కు వే ద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికా రు. విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలోనే నిర్మల్ జిల్లాలో అత్యధిక ఆలయాలు మంజూరయ్యాయన్నారు. 80 శాతం ఆలయాల నిర్మాణాలు పూర్తయ్యాయని, 20 శాతం నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు. ఆధ్యాత్మిక చింతనతోనే శాంతి లభిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ తిరుపతిగా పిలువబడుతున్న యాదాద్రిలో బ్రహ్మోత్సవాలను సీఎం కేసీఆర్ ఘనంగా జరిగేలా గ్రామంతో తనకు మూడు తరాల అనుబంధం ఉన్నదని పేర్కొన్నారు. తన తండ్రి, దివంగత మాజీ మంత్రి గడ్డిగారి గడ్డెన్న అత్తగారి గ్రామం కామోల్ అని తెలిపారు. అలాగే తన, తన కొడుకు అత్తగారి ఊరు కూడా కామోల్ అని చెప్పారు.

# ఐరన్ లోపం ఉన్నట్లయితే ఈ లక్షణాలు కనిపిస్తాయా..?

మన శరీరానికి అవసరమైన పోషకాలు అందిస్తేనే వ్యవస్థ సజావుగా సాగుతుంది. లేకపోతే ఏ అవయవం మొండికేసినా శరీరం సహకరించదు. అందుకే మన దేహంలో అన్ని భాగాలు మంచిగా పనిచేయాలంటే ప్రొటీన్లు ఉన్న ఆహారం తీసుకోవాలి. మనం తినే ఆహారమే మనకు రక్షగా ఉంటుంది. ప్రస్తుతం రుచుల కోసం పాకులాడుతూ పోషకాహారం గురించి మరిచిపోతున్నారు. నూరేళు హాయిగా జీవించాల్సిన శరీరం యాభై ఏళ్లకే పరిమితం అవుతోంది. దీంతో పోషకాహారంపై శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉందని గుర్తించడం లేదు. ఈ నేపథ్యంలో శరీరంలో ఐరన్ లోపం ప్రధానంగా కనిపిస్తోంది. ఐరన్ లోపంతో శరీరంలో కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది అనిపించినా అనుమానం పడాల్సిందే. ఇంకా శ్వాస తీసుకోవడంలో అవాంతరా లు వచ్చినా ఐరన్ లోపమే కారణమవుతుంది. ఐరన్ లోపంతో బాధపడుతున్న వారు జాగ్రత్తలు తీసుకుంటే మంచిది. తరచూ తలనొప్పి వస్తున్నా అనుమానించాల్సిందే. హెమోగ్లోబిన్ తక్కువ అయితే కూడా ఐరన్ లోపం వస్తుందని తెలుస్తోంది. శరీరంలో ఆక్సిజన్ స్థాయి తగ్గితే తలనొప్పి వస్తుందని వైద్యులు సూచిస్తున్నారు. ఇది ఐరన్ తక్కువ అవడంతోనే వస్తుందని చెబుతున్నారు. అందుకే ఐరన్ ను తగ్గకుండా చూసుకునే విధంగా ఆహారం తీసుకుంటేనే మేలు. శరీరం ఎప్పుడు నిస్సత్తువ, అలసట అనిపిస్తున్నా కూడా ఐరన్ లోపమే అని గుర్తించాలి. హిమోగ్లోబిన్ తగ్గడంతో గులాబీ రంగులోకి మారుతుంది. చర్మం తెల్లగా అవుతుంది. ఇంకా నాలుకపై కూడా పలు ఆనవాళ్లు కనిపిస్తాయి. నాలుక పాలిపోయినట్లు అనిపిస్తుంది. కనురెప్పల లోపలి భాగం తెల్లగా మారుతుంది. అందుకే ఐరన్ లోపం లేకుండా చూసుకునేందుకు మంచి ఆహారం తీసుకుంటేనే ప్రయోజనం ఉంటుందని తెలుసుకోవాలి. మన ఆహారమే మనకు మందులా పనిచేస్తుందని తెలిసినా చాలా మంది పట్టించుకోవడం లేదు. ఇటీవల కాలంలో అన్ని ఆహార పదార్థాల్లో రసాయనాలు కలిపిన మందులు వాడటంతో రోగాలుచుట్టుముడుతున్నాయి. సేంద్రియ వ్యవసాయంతో పండించిన పంటలకు మంచి ప్రొటీన్లు ఉంటాయి. కానీ మనకు సేంద్రియ పద్ధతుల్లో పండించిన పంటలు కానరావడం లేదు. ఫలితంగానే రోగాలు దరిచేరుతున్నాయి. ప్రజల్లో చైతన్యం పెరిగి మంచి ప్రొటీన్లుఉన్న ఆహారాలు తీసుకుంటేనే వ్యాధులు దరిచేరకుండా ఉంటాయని తెలుస్తోంది. మనం తీసుకునే ఆహారం కూడా మన ఆరోగ్యాన్ని రక్షిస్తుంది. ఇది చాలా మందికి తెలిసినా నిర్లక్ష్యంతోనే లేనిపోని రోగాలు వచ్చేందుకు కారణమవుతున్నారు. ఈ నేపథ్యంలో తాజా ఆకుకూరలు, కూరగాయలు, ఫైబర్ ఉన్న వాటిని ఎక్కువగా తీసుకుంటే ప్రయోజనం ఉంటుంది. రాబోయే కాలంలో ప్రజలు ఇలాంటి ఆహారాలు తీసుకుని తమ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# బిలియనీర్స్ బ్రాండెడ్ దుస్తులు ఎందుకు ధరించరు.?

సాధారణంగా డబ్బు ఉంటే ఎంతో విలాసవంతమైన జీవితాన్ని గడపవచ్చు మనకు కావాల్సింది కొనుగోలు చేయవచ్చు సాదాసీదా జీవితం కాదు ఎంతో విలువైన బ్రాండెడ్ దుస్తులు ధరించి అందరికీ మా దగ్గర డబ్బు ఉంది అన్నది డ్రెస్సింగ్ స్టైల్ తోనే చెప్పవచ్చు. మనకు నచ్చిన విధంగా ఎంతో విలాసవంతమైన జీవితాన్ని కూడా గడపవచ్చు అని అనుకుంటూ ఉంటారు సామాన్యులు. కానీ అటు బిలియనీర్లు మాత్రం ఇందుకు భిన్నంగా ఉంటారు. ముఖ్యంగా వారు ధరించే దుస్తువులు ఎంతో మందిని షాక్ అయ్యేలా చేస్తూ ఉంటాయి. సాధారణంగా డబ్బున్న వాళ్ళు వేసుకునే దుస్తుల విషయంలో సామాన్యుల అందరికీ ఒక డౌట్ ఎప్పటినుంచో ఉంది. ఎందుకు ఎక్కువగా డబ్బున్న వారు ఖరీదైన దుస్తులు ధరించరు. సామాన్యులు ఏమో పైకి తమకు డబ్బు ఉందని అందరికీ చూపించుకోవడానికి ఖరీదైన దుస్తులు ధరించడానికి ఇష్టపడతా ఉంటే బిలియనీర్లు మాత్రం సాదాసీదా దుస్తుల్లోనే కనిపిస్తూ అప్పుడప్పుడు అందర్నీ ఆశ్చర్య పరుస్తూ ఉంటారు. ఈ క్రమంలోనే బిలియనీర్లు ఇలా ఖరీదైన బ్రాండెడ్ దుస్తులు జోలికి ఎందుకు పోరు అన్నది చాలా మంది లో ఉన్న ప్రశ్న. ఈ క్రమంలోనే ఇలాంటి ప్రశ్నకు ఇక్కడ ఒక బిలియనీర్



ఆసక్తికర సమాధానం చెప్పుకొచ్చారు. బిలియనీర్స్ బ్రాండెడ్ దుస్తులు కాకుండా సాధారణ దుస్తులు ధరిస్తారు ఎందుకు అని ఆర్ పి జి చైర్మన్ హర్ష గొయంకా ఒక బిలియనీర్ ను అడిగాడు. ఇక ఆయన చెప్పిన ఆన్సర్ మాత్రం అందరిని ఆలోచింప చేస్తుంది అని చెప్పాలి. ఉతుకునే దుస్తులపై లక్షలు వెచ్చించడం వృధా. ఎంత ఖరీదైన బట్టలు అయినా సరే పాడైపోతుంటాయ్. అదే ఆ డబ్బులను రియల్ ఎస్టేట్ పై పెడితే లేదా బిజినెస్ లో ఇన్వెస్ట్ చేస్తే ఎంతో బాగుంటుంది. అయితే నేను ఎలాంటి వాడిని అన్న విషయాన్ని నా పని నిర్ణయిస్తుంది. అంతేకానీ నా బ్రాండెడ్ దుస్తులు కాదు అంటూ సమాధానం చెప్పారు.

# ఖంగ్‌చెండ్‌జోంగా జలపాతాలు...!

సిక్కింలోని పెల్లింగ్ అనే అందమైన పట్టణం నుండి గంభీరమైన కాచెన్‌జంగా పర్వతం యొక్క మంత్రముగ్ధులను చేసే వీక్షణతో సంభ్రమాశ్చర్యాలకు లోనవడం సహజం. ఖంగ్‌చెండ్‌జోంగా జలపాతం ఒక పర్యాటక హాట్‌స్పాట్, ఇది గొప్ప పచ్చని వృక్షసంపద ద్వారా ఉత్సాహంగా చిమ్ముతున్న చల్లటి నీటికి అద్భుతమైన వీక్షణను అందిస్తుందిబీ కొండ యొక్క



బెల్లం ఉపరితలం మధ్య. ఈ జలపాతం మౌంట్ ఖంగ్‌చెండ్‌జోంగా యొక్క కరుగుతున్న హిమానీనదాల ద్వారా ఏర్పడిన ప్రవాహాల ద్వారా అందించబడుతుంది మరియు పతనం యొక్క బేస్ వద్దకు చేరుకోవడానికి కొంచెం పైకి ఎక్కి, కింద గ్రానైట్ రాళ్లను ఆకృతి చేస్తున్న అద్భుతమైన నీటిని అనుభూతి చెందుతుంది.

సాహస ఔత్సాహికుల కోసం ఒక రోప్‌వే నిర్మించబడింది, ఇది ఒక పట్టీ నుండి వేలాడుతూ ప్రవాహాన్ని దాటడం యొక్క థ్రిల్‌ను అనుభూతి చెందుతుంది.. యుక్సోమ్ మార్గంలో, ఖంగ్‌చెండ్‌జోంగా జలపాతం పెల్లింగ్ నుండి 25 కి.మీ. ఖంగ్‌చెండ్‌జోంగా జలపాతాల సందర్శనతో పాటు రాబ్దేంట్సే మొనాస్టరీ, పెమాయాంగ్త్సే మొనాస్టరీ మరియు సంగచోలింగ్ మొనాస్టరీ వంటి కొన్ని మఠాలు సమీపంలో ఉన్నాయి. కోరికలు తీర్చే సరస్సుగా ప్రసిద్ధి చెందిన ఖేచెయోపల్రి సరస్సు, పతనం నుండి కేవలం 37 కి.మీ దూరంలో ఉంది, పవిత్రమైన ఖేచెయోపల్రి కొండ సమీపంలో స్థిరపడింది. ఖాంగ్‌చెండ్‌జోంగా శ్రేణి యొక్క అద్భుతమైన వీక్షణను ఆస్వాదిస్తూ చరిత్ర ప్రియులు రాబ్‌డెంట్సే శిథిలాలను తవ్వవచ్చు. సింగ్‌షోర్ బ్రిడ్జ్ శిథిలాల దగ్గర చూడదగిన మరొక ఆకర్షణీయమైన ప్రదేశం. గాంగ్‌టక్ నుండి, పెల్లింగ్ చేరుకోవడానికి లెగ్‌షిప్–రాబొంగ్లా రోడ్‌లో 3–4 గంటల ప్రయాణం (116 కి.మీ.). పెల్లింగ్ చేరుకోవడానికి గాంగ్‌టక్ నుండి రైలు/బస్సు/విమానంలో కూడా ఎక్కవచ్చు,

ఇక్కడి నుండి కేవలం 25 కి.మీ దూరంలో ఖంగ్‌చెండ్‌జోంగా జలపాతం ఉంది.

# గిండి నేషనల్ పార్క్..

గిండి నేషనల్ పార్క్‌లోని నిర్మలమైన వాతావరణం మరియు సంపన్న వన్యప్రాణులు మీ తమిళనాడు టూర్‌ను కోల్పోకుండా ఉండలేవు. చెన్నై నగరంలో ఉన్న ఈ ఉద్యానవనం భారతదేశంలోని 8వ అతి చిన్న జాతీయ ఉద్యానవనం, అందుచేత, వచ్చిన తర్వాత, ఇది 2.70 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో విస్తరించి ఉన్నందున ఇది చాలా చిన్నదిగా ఉందని మీరు భావించవచ్చు. ఒక చిన్న రక్షిత ప్రాంతం అయినప్పటికీ, గిండీ నేషనల్ పార్క్ దాని ప్రశాంతమైన వాతావరణం మరియు వృక్షజాలం మరియు జంతుజాలం యొక్క విశేషమైన కలగలుపుతో దాని సందర్శకులను ఎప్పుడూ నిరాశపరచదు. జంతుజాలం విభాగంలో, పార్కులు సుమారు 400 కృష్ణజింకలు, 24 నక్కలు, 2000 మచ్చల జింకలు, పాములు, తాబేళ్లు మరియు మరిన్నింటికి గర్వకారణమైన మాతృభూమిగా పనిచేస్తాయి.

దానితో పాటు, స్థానిక మరియు వలస పక్షులు (కాకి నెమలి, ఫ్లైక్స్, పరియా కైట్, టైలర్ బిడ్, గార్గనీలు, మధ్యస్థ ఎగ్రెట్స్, పాండ్ హెరాన్లు మరియు మరిన్ని) 130 కంటే ఎక్కువ జాతులు కూడా ఉన్నాయి. 60 రకాల సీతాకోకచిలుకలు, 14 రకాల క్షీరదాలు మరియు మరిన్ని అకశేరుకాలు. జంతుజాలం వలె, చెన్నైలోని గిండి నేషనల్ పార్క్ కూడా ముళ్ల అడవులు, పొడి సతత హరిత పొదలు, నీటి వనరులు మరియు గడ్డి భూములను కలిగి ఉన్న గొప్ప వృక్షసంపదను కలిగి ఉంది. పొదలు, మూలికలు, అధిరోహకులు మరియు గడ్డితో, 350 కంటే ఎక్కువ జాతుల మొక్కలు ఉన్నాయి. దాని పైన, పార్క్ నివాస స్థలంలో దాదాపు 24 రకాల చెట్లు కూడా ఉన్నాయి. వాటిలో కొన్ని వుడ్–



యాపిల్, వేప మరియు అట్లాంటియా మోనోఫిల్లా. మీరు వన్యప్రాణుల పట్ల ఆసక్తిని కలిగి ఉన్నట్లయితే లేదా దాని వైపు మొగ్గు చూపుతున్నట్లయితే, మీ దక్షిణ భారతదేశంలోని సెలవుల్లో గిండి నేషనల్ పార్క్ సందర్శన ఖచ్చితంగా మీకు విందుగా ఉంటుంది. 350 కంటే ఎక్కువ జాతుల మొక్కలు ఉన్నాయి.

దాని పైన, పార్క్ నివాస స్థలంలో దాదాపు 24 రకాల చెట్లు కూడా ఉన్నాయి. వాటిలో కొన్ని వుడ్–యాపిల్, వేప మరియు అట్లాంటియా మోనోఫిల్లా. మీరు వన్యప్రాణుల పట్ల ఆసక్తిని కలిగి ఉన్నట్లయితే లేదా దాని వైపు మొగ్గు చూపుతున్నట్లయితే, మీ దక్షిణ భారతదేశంలోని సెలవుల్లో గిండి నేషనల్ పార్క్ సందర్శన ఖచ్చితంగా మీకు విందుగా ఉంటుంది. 350 కంటే ఎక్కువ జాతుల మొక్కలు ఉన్నాయి.

దాని పైన, పార్క్ నివాస స్థలంలో దాదాపు 24 రకాల చెట్లు కూడా ఉన్నాయి. వాటిలో కొన్ని వుడ్–యాపిల్, వేప మరియు అట్లాంటియా మోనోఫిల్లా. మీరు వన్యప్రాణుల పట్ల ఆసక్తిని కలిగి ఉన్నట్లయితే లేదా దాని వైపు మొగ్గు చూపుతున్నట్లయితే, మీ దక్షిణ భారతదేశంలోని సెలవుల్లో గిండి నేషనల్ పార్క్ సందర్శన ఖచ్చితంగా మీకు విందుగా ఉంటుంది.

# ఐసీఐసీఐ బ్యాంకు గోల్డెన్ ఇయర్.. ఫిక్స్డ్ డిపాజిట్ వడ్డీ రేటు పెంపు

సీనియర్ సిటిజన్లకు ఐసీఐసీఐ బ్యాంకు గుడ్ న్యూస్. వీరి కోసం బ్యాంకు ప్రత్యేక వడ్డీ రేటును ఇచ్చే గోల్డెన్ ఇయర్స్ ఎఫ్‌డీ పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే.సాధారణ ఎఫ్‌డీ వడ్డీ రేటు కంటే ఇందులోసీనియర్ సిటిజన్లకు అదనంగా ఇచ్చే 0.50 శాతానికి తోడుగా మరో 0.25 శాతం ఎక్కువ వడ్డీ వస్తుంది. తద్వారా బ్యాంకు ఈ గోల్డెన్ ఇయర్స్ ఎఫ్‌డీ 6.5 శాతాన్ని అందిస్తోంది. ఈ ప్రత్యేక ఆఫర్ రూ.2 కోట్ల కంటే తక్కువ వ్యాల్యూ కలిగిన డిపాజిటకు లభిస్తుంది. 5 ఏళ్ల ఒక్కరోజు నుండి పదేళ్ల వరకు కాలపరిమితిగల ఫిక్స్డ్ డిపాజిట్లపై 2022 అక్టోబర్ 7 వరకు ఈ ప్రత్యేక వడ్డీ రేటు ఆఫర్ అందుబాటులో ఉంటుంది. ఐసీఐసీఐ బ్యాంక్ వెబ్‌సైట్ సమాచారం ప్రకారం తాజాగా ప్రారంభించిన డిపాజిట్లకు, ఈ స్కీమ్ అమలులో ఉన్న సమయంలో రెన్యువల్ చేసే డిపాజిట్లకు ఈ ప్రత్యేక వడ్డీ రేటు లభిస్తుంది. కాలపరిమితికంటే ముందుగా ఉపసంహరించుకుంటే 1.25 శాతం పెనాల్టీ రేటు వర్తిస్తుంది. రూ.2 కోట్ల కంటే తక్కువ డిపాజిట్లపై ఐసీఐసీఐ కొత్త వడ్డీ రేట్లు 21 మే నుండి అమలులోకి వచ్చాయి. ఇవి ఇలా ఉన్నాయి. సీనియర్ సిటిజన్స్ ఎఫ్‌డీ వడ్డీ రేటు ఏడాది కాలపరిమితిపై 5.60 శాతం ఉంది. అయిదేళ్ల ఒకరోజు నుండి పదేళ్ల కాలపరిమితిపై 6.50 శాతం వడ్డీ రేటు ఉంది.

# పోరాడి సాధించిన సంచయిత..

యాసిడ్ దాడి బాధితులను సమాజంలో భిన్నమైన కోణంలో చూస్తారు. వారి శారీరక రూపాన్నే కాదు, వారి పాత్ర గురించీ తక్కువగా అంచనా వేస్తారు. సమాజపు సూటిపోటి మాటలకు ఆవేదనకు గురౌతారు. అయితే కోల్‌కతాకు చెందిన సంచయిత తనపై జరిగిన



యాసిడ్ దాడికి ఏమాత్రం కుంగిపోలేదు. ధైర్యంగా పోరాడి నిందితుడికి శిక్ష పడేలా చేసింది. కోల్‌కతాకు చెందిన సంచయిత తమ కుటుంబానికి తగినట్టుగా సాధారణ జీవితాన్ని గడపాలని కోరుకునే అమ్మాయి. నాన్నంటే ఎంతో ఇష్టం. ఆయనే సర్వస్వం. పోలీసు అధికారి కావాలనేది ఆమె కల. అమ్మానాన్నలకు సంచయితపై ఎంతో నమ్మకం. ఆమె కలను సాకారం చేయడానికి ఎప్పుడూ ప్రోత్సహించేవారు. 2010లో కాలేజీలో చదువుతున్నప్పుడు సంచయిత ఒక వ్యక్తిని ప్రేమించింది. తల్లిదండ్రులూ సంతోషంగా అంగీకరించారు. "అదే సంవత్సరం నాన్న చనిపోయాడు. ప్రపంచం నానుండి విడిపోయినట్లు అనిపించింది. అదే సందర్భంలో మా మామయ్య నేను ప్రేమించిన వ్యక్తి వ్యసనపరుడని, అతను చెప్పేదంతా అబద్ధమని, ఉద్యోగం లేదని తెలుసుకున్నాడు. ఆ వ్యక్తి తాను మారానని, ఉద్యోగం చేస్తానని నమ్మించి మోసం చేశాడు. అప్పట్నుండి అతనితో బంధం తెంచుకున్నాను" అంటూ తన గతాన్ని వివరించారు సంచయిత. "2014లో ఒకరోజు నేను పక్కింటికి వెళుతుండగా ఎక్కడినుండో ప్రత్యక్షమయ్యాడు ఆ వ్యక్తి. నేను షాక్‌లోనుండి తేలుకోకముందే ఒక్కసారిగా నాపై యాసిడ్ పోసి పారిపోయాడు. నేను కిందపడి కొట్టుకోవడం చూసి మా కుటుంబ సభ్యులు హుటాహుటిన హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. అప్పటికే బాగా ఆలస్యమైంది. చర్మం అంతా కాలిపోయింది. నా కుడి కన్ను బాగా దెబ్బతింది. చూపుపోయింది. తినడానికి నోరు తెరిచిన ప్రతిసారీ రక్తస్రావం అవుతుంది. విపరీతమైన నొప్పి, మంటలతో నరకం అనుభవించాను. అయినా నేను ధైర్యాన్ని కోల్పోలేదు" అంటూ సంచయిత ఉద్వేగానికి గురయ్యారు.

ఆ సమయంలో సంచయితకు సుభ్రో పరిచయమయ్యాడు. న్యాయం కోసం ఆమె పడుతున్న తపనను అర్థం చేసుకున్నాడు. మంచి స్నేహితుడిగా మారాడు. ప్రతిరోజూ వచ్చి ఆమెతో కొద్దిసేపు ముచ్చటించి, నవ్వించేవాడు. సుభ్రో తనపై చూపిస్తున్న శ్రద్ధ, ఆప్యాయత పోరాడే స్ఫూర్తిని ఇచ్చాయంటోంది సంచయిత. 20 రోజుల తర్వాత ఆసుపత్రి నుండి ఇంటికి చేరాక చుట్టుపక్కల వాతావరణం అంతా కొత్తగా కనిపించింది. స్నేహితులు, బంధువులు, చుట్టుపక్కల వారు ఆమెను చూడడానికి సంశయించారు. "పురుషుల కంటే స్త్రీలే ఎక్కువగా అవమానించారు. మా అమ్మ, సుభ్రో మాత్రమే నన్ను నన్నుగా ప్రేమించారు" అంటున్న సంచయిత ఏమాత్రం ధైర్యాన్ని కోల్పోలేదు. తన పోరాటాన్ని ప్రారంభించారు. యాసిడ్ దాడికి పాల్పడిన వ్యక్తిపై కేసు పెట్టారు. **పోరాడి సాధించిన సంచయిత..** 2015లో ఆమె ముఖానికి సర్జరీ జరిగింది. కొంతకాలానికి కోలుకుని ఉద్యోగం వెతకడం మొదలుపెట్టారు. కాలిపోయిన ముఖంతో ఉన్న సంచయితను ఉద్యోగంలో చేర్చుకోవడానికి ఎవరూ ముందుకు రాలేదు. దాంతో సంచయిత తనలాంటి వారికి సహాయం చేయాలనే ఉద్దేశంతో ఒక ఎన్‌జిఒలో చేరారు. తన పనిలో గుర్తింపు పొందింది. రియాలిటీ షోలలో పాల్గొంటూ ఎంతోమంది ప్రముఖులను కలిశారు. 2019లో సంచయిత అమ్మ మృతిచెందారు. జీవితం ఖాళీగా అనిపించింది. అయినా పోరాటం ఆపలేదు. న్యాయం జరగడానికి మూడున్నరేళ్లు పట్టింది. 2021లో నిందితుడికి 14 ఏళ్ల జైలుశిక్ష పడింది. తనను అర్థం చేసుకొని, ఆప్యాయత పంచిన సుభ్రోను 2020లో పెళ్లిచేసుకున్నారు సంచయిత. ఇప్పుడామె సుభ్రో కంటే ఎక్కువ ప్రేమను అతని తల్లిదండ్రుల నుండి పొందుతున్నారు. ఒక పెద్ద సంస్థలో ఇన్వెంటరీ ఇన్‌ఛార్జిగా పనిచేస్తున్న సంచయిత శక్తి షమన్ అవార్డు పొందారు. గతమొక పీడకలలా భావించి భర్త, కూతురు, కుటుంబంతో కలిసి అందమైన జీవితాన్ని గడుపుతున్న సంచయిత "మూర్ఖుడు నా ముఖాన్ని కాల్చవచ్చు. కానీ నా కలను కాదు.." అంటారు.

# మంకీపాక్స్ వెనుక అమెరికా హస్తం..!

ఒకనాడు కేవలం ఆఫ్రికా ఖండానికే పరిమితం అనుకున్న మంకీపాక్స్ వైరస్ ఇప్పుడు ప్రపంచాన్ని ఆవరించనుందా? కరోనా మాదిరి మహమ్మారిగా మారనుందా? నివృత్తి జరిగేంతవరకు అనేక అనుమానాలు, సందేహాలు వెలువడుతూనే ఉంటాయి. తెలుగు నాట మసూచి, పెద్ద అమ్మొరు స్ఫోటకంగా పిలిచిన వైరస్‌కు ఇది సోదరి.ప్రస్తుతానికి అలాంటి తీవ్ర హెచ్చరికలు వెలువడలేదుగానీ కరోనా నేపథ్యంలో అనేక వార్తలు భయపెడుతున్నాయి. ఇది పాక్స్ జాతికి చెందిన వైరస్‌గా కోతుల్లో గుర్తించినందుకు దానికి మంకీపాక్స్ అని పేరు పెట్టారు. ఇది మసూచికి సంబంధించిందైనప్పటికీ అంతటి ప్రమాదకారి కాదని కొందరు అంటున్నా, అప్పుడే నిర్ధారించలేమని మరికొందరు హెచ్చరిస్తున్నారు. వరియోలా మేజర్, వరియోలా మైనర్‌గా పిలిచిన వైరస్‌లు మసూచి కారకాలు, ఇది గత శతాబ్దిలో 30 కోట్ల మందిని, అంతకు ముందు మరో ఇరవైకోట్ల మందిని బలితీసుకుందని అంచనా. 16 శతాబ్దిలో బ్రిటన్‌లో దీన్ని స్మాల్ పాక్స్ అని పిలిచారు. 1980 లో ప్రపంచంలో పూర్తిగా నిర్మూలించినట్లు ప్రకటించి ఈ వైరస్ ఇప్పుడు అమెరికా, రష్యాల్లోని రెండు పరిశోధనా సంస్థలలో మాత్రమే ఉంది.

కరోనా, ఉక్రెయిన్ సంక్షోభం, మంకీపాక్స్ నుంచి ప్రపంచం గట్టిసవాళ్లను ఎదుర్కొంటున్నదని ప్రపంచ ఆర్యో సంస్థ అధిపతి టెడ్రోస్ అధనోమ్ గెబ్రియోసస్ జెనీవాలో జరిగిన సమావేశంలో చెప్పారు. ఐరోపా, ఉత్తర అమెరికా, ఆసియా ఖండాల్లోని 15 దేశాల్లో మే నెల మూడవ వారం వరకు 120 నిర్ధారణ లేదా అనుమానాస్పద కేసులు నమోదైనాయి. ఒక ప్రాంతంలోని జనాభాతో మరొక ప్రాంత జనాభాకు సంబంధంలేనప్పటికీ ఇన్నిచోట్ల వ్యాప్తి చెందటం ఆసక్తి కలిగిస్తున్నదని ఆఫ్రికాలోని కాంగోలో పదేండ్ల క్రితం ఈ వైరస్ మీద పరిశోధన చేసిన అమెరికా శాస్త్రవేత్త అనే రిమోయిన్ చెప్పారు.ఇది మసూచి సంబంధిత వైరస్ కనుక కరోనా మాదిరి వ్యాప్తి చెందదని మరో శాస్త్రవేత్త జే హూపర్ అన్నారు. ఇది సోకిన వ్యక్తులు దగ్గినపుడు అతి సమీపంలోని వారికి మాత్రమే సోకే అవకాశం ఉందన్నారు. ఇది సోకినవారు ఎలాంటి చికిత్సలేకుండానే కొన్నివారాల తరువాత ఎక్కువ మంది కోలుకుంటారని కూడా హూపర్ అంటున్నారు. ఇది ప్రాథమిక దశలో ఉన్నందున ఇప్పటికిప్పుడే నిర్ధారణగా దేన్నీచెప్పలేమని మరిన్ని పరిశోధనలు జరగాల్సి ఉందని మరో వైరాలజిస్టు గుస్తావ్ పాలాసియో చెప్పారు. ఆఫ్రికా దేశాల్లో ఇది కనిపించినప్పటికీ ఐరోపా, అమెరికాల్లో వ్యాప్తి చెందటానికి ఉన్న సంబంధం ఇంకా తెలియలేదు. మంకీపాక్స్‌ను పరిశోధనకు తెచ్చిన కోతుల్లో 1958లో కనిపించింది. మానవుల్లో తొలి కేసు 1970లో నమోదైంది. ఇది వివిధ పద్ధతుల్లో, రకరకాలుగా సోకే అవకాశం ఉంది. వైరస్ ఉన్న జంతువు మనిషిని కరచినా, దాని రక్తం, స్రవించిన ద్రవాలను ముట్టుకున్నా ఈకలను తాకినా రావచ్చు. ఎలుకలు, ఉడుతలు, వైరస్ సోకిన జంతుమాంసాన్ని సరిగా ఉడికించకుండా తిన్నా ఈ వైరస్ సోకుతుంది. సంభోగం ద్వారా కూడా సంక్రమించవచ్చు. మనుషుల్లో జ్వరం, కండరాల నొప్పి, దద్దుర్లు, గాయాలు కావటం, చలి వంటి లక్షణాలుంటాయి. సాధారణంగా వైరస్ సోకిన తరువాత ఐదు నుంచి 21 రోజుల్లో లక్షణాలు కనిపించవచ్చు.2003 అక్టోబరు 29న న్యూసైంటిస్టు డాట్‌కామ్‌లో డెబోరా మెకంజీ అనే విశ్లేషకుడు "అమెరికా వృద్ధి చేసిన ప్రాణాంతక వైరస్‌లు" అనే పేరుతో రాశారు. అమెరికా ప్రభుత్వ నిధులతో పరిశోధనలు చేసిన ఒక శాస్త్రవేత్త మసూచి వైరస్ నుంచి జన్యుమార్పిడితో ప్రమాదకర మౌస్‌పాక్స్‌ను తయారు చేసినట్లు పేర్కొన్నారు. యాంటీ వైరల్ వ్యాక్సిన్లు ఇచ్చినప్పటికీ ఇది సోకిన ఎలుకలు మరణించాయి. తరువాత కౌ పాక్స్(ఆవు) వైరస్‌ను కూడా రూపొందించారు. ఇలా రూపొందించిన వాటిని ప్రమాదకారులుగా మార్చేందుకు కూడా వీలుంది. మానవుల్లో కూడా వైరస్‌ను ప్రవేశపెట్టే విధంగా మార్చవచ్చని 2003 నాటి ఆర్టికల్‌లో హెచ్చరించారు. లాభాల కోసం ఎంతకైనా తెగించే అమెరికన్లు దేనికైనా పాల్పడతారని చరిత్ర రుజువు చేసింది. ఐరోపాలో స్మాల్‌పాక్స్, మంకీపాక్స్, కౌపాక్స్ చికిత్సకు "టెకోవిరిమాట్" అనే ఔషధాన్ని అనుమతించారు. దాన్ని టిపాక్స్ పేరుతో విక్రయిస్తున్నారు. అమెరికాలో స్మాల్‌పాక్స్‌కు మాత్రమే అనుమతించారు. తాజాగా వ్యాపిస్తున్న మంకీపాక్స్ పాతదేనా కొత్త రకమా అన్నది ఇంకా నిర్ధారణ కాలేదు. అనేక దేశాల్లో కనిపించిన తీరును చూస్తే వేగంగా వ్యాపించే అవకాశం ఉందని చెబుతున్నారు. దీని అర్థం కరోనా మాదిరి వేగంగా విస్తరిస్తుందని కాదని కూడా అంటున్నారు. బిల్, మెలిండా గేట్స్ ఫౌండేషన్ సారధి, మైక్రోసాఫ్ట్‌కు మారు పేరు అయిన బిల్ గేట్స్ చావులను కూడా సొమ్ము చేసుకొనేందుకు పూనుకున్నాడు. కరోనా వ్యాక్సిన్ తయారీ వివరాలను భారత్‌కు మరొక దేశానికి ఇవ్వకూడదని ఆ పెద్ద మనిషి చెప్పిన సంగతిని మరచిపోలేము. భద్రతా కారణాల రీత్యా ఇవ్వటం కుదరదన్నాడు.

ఒకవేళ ఎక్కడైనా అలా ఇస్తే అది తమ సాయం, నైపుణ్యం ఫలితమే అన్నాడు. 2015లో బిల్ గేట్స్ టెడ్ టాక్ అనే కార్యక్రమంలో మాట్లాడుతూ రానున్న దశాబ్దంలో ఒక పెద్ద మహమ్మారి రానున్నదని, అది ఐదు కోట్ల మందిని బలితీసుకున్న 1918నాటి మహమ్మారి మాదిరి ఉంటుందని, ఆరు నెలల్లో మూడు కోట్ల మందిని చంపి వేస్తుందని చెప్పాడు. దాన్ని యుద్ధం మాదిరి ఎదుర్కొనేందుకు ప్రపంచం తీవ్ర ప్రయత్నాలు చేయాలన్నాడు. బిల్‌గేట్స్ మాటలను బట్టి గేట్స్ అప్పటికే మైక్రోచిప్ ద్వారా నియంత్రించే ఒక మహమ్మారి వైరస్‌ను ప్రయోగశాలలో రూపొందించి ఉన్నారని కొంత మంది అప్పుడే చెప్పారు. అవి బుద్ధిలేని మాటలని తమ ఫౌండేషన్ ద్వారా వ్యాక్సిన్లను కొనుగోలు చేస్తున్నామని అందువలన మహమ్మారుల ప్రమాదం గురించి హెచ్చరించేందుకే తాను చెప్పానన్నాడు.

ప్రపంచంలోని 25 దేశాలలో అమెరికన్లు బయోప్రయోగశాలలను ఏర్పాటు చేశారు. మధ్యప్రాచ్యం, ఆఫ్రికా, ఆగ్నేయఆసియా, మాజీ సోవియట్ రిపబ్లికులలో అవి ఉన్నాయి. ఒక్క ఉక్రెయిన్‌లోనే 16 ఉన్నాయంటే అమెరికా కుట్రలను అర్థం చేసుకోవచ్చు. అమెరికాలోని మేరీలాండ్‌లోని ఫ్రెడరిక్ అనే ప్రాంతంలో ఫోర్ట్ డెట్రిక్ ప్రయోగశాలలో ఎబోలా వంటి వ్యాధుల కారకాల గురించి పరిశోధనలు చేశారు. దాని మీద వార్తలు రావటంతో 2019లో మూసివేశారు.గత రెండు దశాబ్దాలలో ఇంటా బయటా ఉన్న అమెరికన్ ప్రయోగశాలలో అనేక వందల ఉదంతాలలో ప్రమాదాలు జరిగి ప్రమాదకరమైన వైరస్, బాక్టీరియాలు బయటపడినట్లు యుఎస్ఎ టుడే పేర్కొన్నది అమెరికాలో ఇలాంటి సమస్యలున్న కారణంగా ఇతర దేశాలలో అసలు విషయాలను దాచి పరిశోధనలు నిర్వహిస్తున్నారు. 1346లో జెనోయిస్ –తార్తార్ల మధ్య నేటి ఉక్రెయిన్‌లో ఆధిపత్య పోరు సమయంలో ప్లేగు వ్యాధి వ్యాపించింది. ఓటమి దశలో ఉన్న తార్తార్లు ప్లేగువ్యాధి సోకిన, మరణించిన తమ వారిని ఫిరంగులకు కట్టి శత్రు ప్రాంతాల మీద పడేశారు. దాంతో జెనోయిస్ దళాలు వెనక్కు తగ్గాయి. ఈ పరిణామం గురించి గాబ్రియల్ డే ముసిస్ నమోదు చేశాడు. వెనక్కు తగ్గిన జెనోయిస్(ఇటాలియన్లు)లు తమతో పాటు ప్లేగు వ్యాధి కూడా తీసుకువెళ్లారు.ప్లేగు వ్యాధిగ్రస్థులు, బహుశా దానిని వ్యాపింప చేసే ఎలుకలను కూడా తమ నౌకల్లో తీసుకుపోయి ఉంటారని పేర్కొన్నాడు. ఆ తరువాత అది ఐరోపా, ఆఫ్రికా, ఆసియాలో మన దేశంతో సహా అనేక దేశాలకు వ్యాపించింది. మొదటి ప్రపంచ యుద్ధంలో గుర్రాలకు సెంబరోగం (చీమిడి కారటం) వచ్చే ఆంత్రాక్స్ పౌడర్‌ను జర్మనీ, ఫ్రెంచి గూఢచారులు ప్రయోగించారు. రెండవ ప్రపంచ యుద్ధంలో జపాన్ సైన్యాలు రష్యా, ఇతర అనేక దేశాలలో ప్లేగ్, అంతరాక్స్ వంటి వ్యాధులను వ్యాపింప చేసేందుకు ప్రయత్నించారు. రెండవ ప్రపంచ యుద్ధం ముగిసిన తరువాత 22 సంవత్సరాలకు 179 దేశాలు జీవ ఆయుధాల నియంత్రణకు ఒప్పందంపై సంతకం చేశాయి. ఎట్టి పరిస్థితుల్లోనూ వాటి తయారీ, సేకరణ, నిల్వ, వినియోగించబోమని ఆ దేశాలు అంగీకారం తెలిపాయి. అయితే వైద్య అవసరాలకు కొన్ని మినహాయింపులు ఇచ్చారు. ఇప్పుడు జీవ ఆయుధాలు తయారు చేస్తున్నవారు కూడా ఆ ముసుగుతోనే చేస్తున్నట్టు అనుమానాలు ఉన్నాయి. రసాయనిక, జీవ ఆయుధాలకు పెద్ద తేడా ఉండదు. ఉదాహరణకు వియత్నాంను ఆక్రమించుకొనేందుకు అమెరికా జరిపిన దాడుల సమయంలో కలుపు మొక్కలను నాశనం చేసే పేరుతో ఆరెంజ్ ఏజంట్ అనే రసాయనాన్ని పెద్ద ఎత్తున వియత్నాంలో చల్లారు. యాభై సంవత్సరాలు గడిచిన తరువాత కూడా అనేక చోట్ల కలుపు మొక్కలే కాదు అసలు ఏ మొక్కా బతకని పరిస్థితులు ఉన్నాయి. ఆ ప్రాంతాలలో పుట్టుకతో పిల్లల్లో లోపాలు, కాన్సర్, మధుమేహం వంటి వ్యాధులకు అమెరికా చిమ్మిన విషం కారణమని తేలింది. మొదటి ప్రపంచ యుద్ధం మీద విచారణ జరిపిన నానాజాతి సమితి కమిటీ జీవ ఆయుధాలను ఉపయోగించలేదు గానీ జర్మన్లు రసాయనిక ఆయుధాలు వాడినట్లు పేర్కొన్నది. వారిలో మూడువేల మంది కొరియా, చైనా, సోవియట్, మంగోలియా, అమెరికన్, బ్రిటిష్, ఆస్ట్రేలియన్ యుద్ధ ఖైదీలు ఉన్నట్టు బయట పడింది. జపాన్ జీవ ఆయుధాల విషయం బయటపడిన తరువాత అమెరికా పెద్ద ఎత్తున 1942 నుంచి వాటిని రూపొందించేందుకు పూనుకుంది. తాను పెద్ద ఎత్తున జీవ ఆయుధాలను తయారు చేసినట్టుగానే ఇతరులు కూడా తయారు చేసి తమ మీద ప్రయోగిస్తారని అమెరికా భయపడుతోంది. దీనిలో భాగంగానే అనేక కుట్ర సిద్ధాంతాలను అమెరికన్లు ప్రచారంలో పెట్టారు. వారి ఎత్తుగడ వారినే ఎదురు తన్నవచ్చు.

# ఆ ఊరంతా టెర్రకోట కళా విక్రయాలే



తిరుపతి, : టెర్రకోట కుండలు, బొమ్మలు అంటేనే తొలుత గుర్తుకు వచ్చేది కురబలకోట మండలంలోని కంటేవారిపల్లె. బొమ్మల ఊరుగా పేరు గాంచింది. ఏ ఇంటి ముందు చూసినా రకరకాల బొమ్మలు కళకళలాడుతూ కన్పిస్తాయి. హైవేపై రాకపోకలు సాగించే వివిధ ప్రాంతాల వారు వీటి కోసం ఆగుతారు. ప్రాణం లేని బొమ్మలు మనుషులతో భావాలను పంచుకుంటున్నట్లుగా కనిపిస్తాయి. 1983లో రిషివ్యాలీ స్కూల్ టీచర్ విక్రమ్ పర్చూరే చొరవతో ప్రారంభమైన ఈ కళ నేడు దేశ విదేశాల్లో ప్రాచుర్యం పొందుతోంది. 36 ఏళ్లుగా ఎప్పటికప్పుడు కొత్త పుంతలు తొక్కుతూ జనాదరణ పొందుతోంది. ఈ ఊరు మొత్తం టెర్రకోట బొమ్మలపైనే ఆధారపడి జీవిస్తున్నారు. టెర్రకోట బొమ్మలు తొలుత ఊపిరి పోసుకుంది కంటేవారిపల్లెలోనే. ఇక్కడ 32 కుటుంబాలు ఉన్నాయి. 155 మంది హస్త కళాకారులున్నారు. డీఆర్‌డీఏ శిక్షణ కేంద్రం ఉంది. హైవే రోడ్డుపక్కనే ఈ ఊరు ఉండడంతో బొమ్మల విక్రయానికి కూడా ఈ కళకు కలిసొచ్చింది. టెర్రకోట సౌందర్యం ఇక్కడి కళాకారుల ఖ్యాతిని నలుదిశలా చాటిచెబుతోంది. వీరు తయారు చేయడమే కాకుండా కలకత్తా, గోరఖ్‌పూర్, ఢిల్లీ, అహమ్మదాబాద్, లక్నో, చెల్లి గూడ తదితర ప్రాంతాల నుంచి కూడా నాణ్యమైన బొమ్మలను తెప్పించి, వాటికి అదనపు అలంకరణలు జోడించి, తుది మెరుగులు దిద్ది, విక్రయిస్తున్నారు. జిల్లా, రాష్ట్ర ఉన్నతాధికారులతోపాటు రాష్ట్ర గవర్నర్లుగా పనిచేసిన కుముద్‌బెన్ జోషి, కృష్ణకాంత్, రంగరాజన్ లాంటి వారు ఈ ఊరిని సందర్శించారు. కళాకారులను మెచ్చుకున్నారు. కళాకారుల చేతులే మంత్ర దండాలుగా పనిచేస్తాయి. రకరకాల బొమ్మలను ఇట్టే చేస్తారు. ఇక్కడి టెర్రకోట కళ జిల్లాలోని అంగళ్లు, పలమనేరు, సదుం, కాండ్లమడుగు, కణికలతోపు, బి.కొత్తకోట, తెట్టు, చెన్నామర్రి, సీటీఎం, ఈడిగపల్లె తదితర గ్రామాలకు విస్తరించింది. వీళ్లంతా కంటేవారిపల్లెలో నేర్చుకున్నవారే. ఇక్కడి వారు తరచూ శిక్షణ పొందుతున్నారు.

ఎప్పటికప్పుడు కొత్త నైపుణ్యాలను పెంచుకుంటున్నారు. ట్రెండ్‌ను పసిగట్టి వ్యాపారం చేస్తున్నారు. దేశంలోని వివిధ పట్టణాలు, నగరాల్లోని ఎగ్జిబిషన్లకు వెళుతున్నారు. మరో వైపు సంస్కృతి, పల్లె కళ, సంప్రదాయాలకు ప్రతి రూపంగా ఈ మట్టిబొమ్మలు నిలుస్తున్నాయి.పండగలు, సీజన్ బట్టి వ్యాపారాన్ని చేస్తున్నాం. చవితికి వినాయక బొమ్మలు, దీపావళికి ప్రమిదలు, దసరాకు దుర్గ విగ్రహాలు, అక్కగార్ల ఉత్సవాలకు అక్కదేవతలు ఇలా కాలాన్ని బట్టి అవసరమైన వాటిని తయారు చేస్తున్నాం. వంటపాత్రలు, సాధారణ బొమ్మలు ఎప్పుడూ ఉంటాయి. రూ.20 నుంచి రూ. 2వేలు వరకు వెలగల బొమ్మలు, కుండలు ఉన్నాయి.

# క్షేత్రస్థాయి నుంచి భూ సర్వే...



విజయనగరం,: రైతులను వెంటాడు తున్న భూ సమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం అడగులేస్తోంది. భూముల సమగ్ర సర్వేకు సన్నద్ధమవుతోంది. 2022 జనవరి నెల నుంచి ఈ ప్రక్రియను ప్రారంభించేందు కు ఏర్పాట్లు చేస్తోంది. రైతుల భూములకు చెందిన రికార్డుల సమస్యలను గుర్తించిన సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి భూ సమగ్రసర్వే చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న 12లక్షల60వేల377ఎకరాల 20 సెంట్ల భూమిని అధికారులు సర్వే చేయనున్నారు. దీనివల్ల భూముల వివరాలు పక్కాగా నమోదవుతాయని, ఎలాంటి వివాదాలకు తావుండదని, వివాదాల్లో ఉన్న భూములకు పరిష్కారం దొరుకుతుందని రైతులు అభిప్రాయపడుతున్నారు. గతంలో పట్టాదారు పాస్ పుస్తకం ఒకరిపేరు మీద ఉంటే రెవెన్యూ రికార్డుల్లో ఇంకొకరి పేరుతో ఆ భూమి ఉండేది. ఫలితంగా సంక్షేమపథకాలు సంబంధిత రైతులకు అందడంలేదు. మరోవైపు తల్లిదండ్రులు మృతిచెందితే... వారిపేరు మీద ఉన్న భూములు వారసుల పేరుకు మార్చేందుకు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ ప్రదక్షణలు చేయాల్సి వస్తోంది. ఈ సమస్యలన్నింటికీ సమగ్ర సర్వే ఒక్కటే మార్గమని సీఎం భావిస్తున్నారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానం? కంటిన్యూస్ ఆపరేటింగ్ రిఫరింగ్ స్టేషన్ నెట్‌వర్క్ సాయంతో సమగ్ర భూసర్వేకు సన్నద్ధమవుతున్నారు. గ్రామాల్లో రైతులకు ఉన్న భూములను గుర్తించి ఆధార్ కార్డుల ఆధారంగా వారి వివరాలను ఆన్‌లైన్లో నమోదు చేస్తారు. చిన్నచిన్న కమతాల నుంచి భూస్వాముల వరకూ ప్రతీది నమోదు చేస్తారు. జనవరి నుంచి ఈ పునఃసర్వే జరగనుంది. తొలుత మెట్ట ప్రాంతాలను తీసుకోగా, అనంతరం పల్లపు భూములను కొలతలు వేసి ప్యూరిఫికేషన్ చేస్తారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ మేరకు సర్వేయర్లతో పాటు ఇతర అధికారులకు శిక్షణ ఇస్తోంది. ముందుగా తహసీల్దార్ కార్యాలయా ల్లోని రికార్డులను రెవెన్యూ అధికారులు పరిశీలిస్తారు. అక్కడి నుంచి రికార్డులు గ్రామస్థాయిలోకి వెళ్తా యి. రైతులకు ఉన్న వాస్తవ భూమిని పరిశీలించి సరి చేస్తారు. చిన్నచిన్న సమస్యలు ఉన్నచోట వెంటనే పరిష్కరిస్తారు. పెద్ద, పెద్ద సమస్యలను తహసీల్దార్ సమక్షంలో పరిష్కరిస్తారు. క్షేత్రస్థాయి నుంచి ఈ కార్యక్రమం జరగనుంది. కోర్టులో కేసులు ఉన్నవాటి వివరాలను ప్రస్తుతానికి పెండింగ్‌లో ఉంచుతారు. మిగిలిన భూము ల వివరాలు మొత్తం ఆన్‌లైన్ కానున్నాయి. వీటితో పాటు పొజిషన్ సర్టిఫికెట్లు, ప్రభుత్వం ఇవ్వనున్న ఇళ్ల స్థలాలు పట్టాలు కూడా ఆన్‌లైన్ కానున్నాయి

# బాలలకు ఆపన్నహస్తం

సిద్దిపేట,: కరోనా..అనేక కుటుంబాలను చిన్నాభిన్నం చేసింది. పలువురు చిన్నారులను అనాథలుగా మార్చింది. అప్పటి వరకు కల్మశం లేని నవ్వులతో గడిచిన ప్రాయం.. ఒక్కసారిగా అంధకారం లోకి నెట్టినట్లయింది. ఈ క్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహమ్మారి బారినపడి మృతిచెందిన కుటుంబాల్లోని బాలలను (0-18) ఆదుకునేందుకు వివిధ రూపాల్లో చర్యలు తీసుకుంటున్నా యి. ఈ నేపథ్యంలో సదరు విభాగంలోని పిల్లల వివరాలను జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారులు సేకరిస్తున్నారు. జిల్లాలో ఇప్పటి వరకు కరోనాతో తల్లి లేదా తండ్రిని కోల్పోయిన చిన్నారులను ప్రాథమికంగా గుర్తించారు.

ఈ కసరత్తును అధికారులు కొనసాగిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా కరోనాతో తల్లిదండ్రులు ఇరువురు లేదా దంపతుల్లో ఒకరు మహమ్మారి, మరొకరు ఇతర కారణాలతో ఎనిమిది మంది చనిపోయారు. సంబంధిత నాలుగు కుటుంబాల్లో ఏడుగురు చిన్నారులు అనాథలుగా మారారు. వారిలో నలుగురు సంరక్షణ కేంద్రాలు, ముగ్గుర్ని బంధువుల సంరక్షణలో పెట్టారు.

తల్లి లేదా తండ్రి ఎవరో ఒకరు కరోనాతో మృతి చెందిన వారి వివరాల సేకరణ ప్రక్రియ ఆరు నెలలుగా కొనసాగుతోంది. సంబంధిత కుటుంబాల నుంచి ఇప్పటి వరకు గుర్తించిన 257 మంది చిన్నారులకు ప్రభుత్వ సహకారం అందించే దిశగా చర్యలు చేపట్టారు. విద్య, వసతి, ఇతరత్రా సదుపాయాలు కల్పిస్తున్నారు. 45 మందిని గురుకులాల్లో చదివించేందుకు సిఫారసు చేశారు. అందులో పది మందికి సీట్లు ఖరారయ్యాయి. బాధిత కుటుంబాలకు వివిధ సందర్భాల్లో సరుకులు అందజేశారు. మరోవైపు ప్రతి ఒక్క గృహాన్ని సందర్శిస్తున్న అధికారులు కౌన్సెలింగ్ చేస్తున్నారు. బాగోగులు తెలుసుకుంటున్నారు.

# ఆనందయ్య వెనుక ఎవరు!

నెల్లూరు, : కరోనా సమయంలో గుళికలు వేసిన ఆనందయ్య కూడా ఏపీలో రాజకీయ పార్టీ పెడతారట. బీసీల్లోని అన్ని కులాలను కలుపుకుని ప్రత్యేకంగా ఒక పార్టీ పెడతారట. అయితే ఇది ఆనందయ్యకు పుట్టిన బుద్ధికాదంటున్నారు. దీనిని వెనకుండి ఎవరో నడిపిస్తున్నారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. ప్రధానంగా సర్వేపల్లి నియోజకవర్గం లక్ష్యంగా చేసుకుని ఆనందయ్యను ఈ రాజకీయ రొంపిలోకి కొందరు బలవంతంగా దించుతున్నారన్న వ్యాఖ్యలు విన్పిస్తున్నాయి.రాజకీయ పార్టీ పెట్టడం తప్పు కాదు. ఎవరైనా పెట్టుకోవచ్చు. కానీ కేవలం ఒక నియోజకవర్గం కోసమే పార్టీ పెట్టడం ఎన్నడైనా చూశామా? అంటే ఆనందయ్యనే చూపుతున్నారు. ఆనందయ్య ఎవరో 2020 వరకూ ఎవరికీ పెద్దగా తెలియదు. ఆయన సాధారణ ఆయుర్వేద వైద్యుడు. ఆయుర్వేద మందు తయారీ చేసి ఆయన ఉచితంగా ప్రజలకు పంపిణీ చేసేవారట. నెల్లూరు జిల్లా కృష్ణపట్నంకు చెందిన ఆనందయ్య పూర్వీకుల నుంచి ఆయుర్వేద మందు తయారీ సంప్రదాయంగా వస్తుంది.ఇక కరోనా సెకండ్ వేవ్ సమయంలో ఆనందయ్య పేరు రాష్ట్రమంతటా మారుమోగింది. ఆనందయ్య ఇచ్చే మందుతో కరోనా తగ్గిపోయిందన్న ప్రచారం జరిగింది. పల్స్ రేట్ కూడ పెరిగిందన్న వార్తలు రావడంతో ఆ గ్రామానికి వేల సంఖ్యలో జనం క్యూ కట్టారు. ఆనందయ్య మందును చివరకు ప్రభుత్వం కూడా గుర్తించింది. మందు తయారీకి అనుమతి ఇచ్చింది. అయితే సర్వేపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్ రెడ్డి, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిలు కూడా ఆనందయ్యకు అండగా నిలిచారు.ఆనందయ్యకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవిని ఇవ్వాలంటూ కొందరు డిమాండ్ చేశారు. ఈ హడావిడి రెండునెలలు ఉంది. ఆ తర్వాత ఆనందయ్యను మర్చిపోయారు. అయితే యాదవ సామాజిక వర్గానికి చెందిన ఆనందయ్య చేత కొత్త పార్టీ పెట్టిస్తే ముఖ్యంగా సర్వేపల్లి నియోజకవర్గంలో సమీకరణాలు మారే అవకాశాలున్నాయి. అందుకే కొందరు కావాలని ఆయన చేత రాజకీయ పార్టీ ప్రకటన చేయించారంటున్నారు.

# కుప్పం కూలిపోక ముందే

తిరుపతి: తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబును వరస ఎన్నికలు కుదురుగా నిలవనిచ్చేట్లు లేవు. ఆయన పార్టీని బలోపేతం చేయాలని చేస్తున్న ప్రయత్నాలకు ఎన్నికలు అడ్డుపడుతున్నాయి. బద్వేలు ఉప ఎన్నిక నుంచి తప్పుకుని ఇక జిల్లాలను పర్యటించాల నుకుంటున్న సమయంలో కుప్పం నియోజకవర్గంలో మరో ఎన్నిక వచ్చి పడే అవకాశం కన్పిస్తుంది. త్వరలో కుప్పం మునిసిపాలిటీకి ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశాలున్నాయంటున్నారు. కుప్పం నియోజకవర్గంలో ఇప్పటికే చంద్రబాబు పట్టు కోల్పోయారన్న విమర్శలు ఎదుర్కొంటున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఇప్పుడు కుప్పంలో రివర్స్ సీన్ కనిపిస్తుంది. ఇటీవల జరిగిన పరిషత్ ఎన్నికల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలను కుప్పం నియోజకవర్గంలో వైసీపీ గెలుచుకుంది. పంచాయతీ ఎన్నికల్లోనూ చంద్రబాబుకు ఎదురుదెబ్బ తగిలింది. పంచాయతీ ఎన్నికలు అయిపోయిన వెంటనే చంద్రబాబు కుప్పం వెళ్లి పార్టీని గాడిన పెట్టే ప్రయత్నం చేశారు.కానీ పరిషత్ ఎన్నికల్లోనూ పార్టీకి కోలుకోలేని దెబ్బతగలడం, కుప్పం మున్సిపాలిటీకి ఎన్నికలు జరిగే అవకాశముండటంతో చంద్రబాబు కుప్పం నియోజకవర్గంలో త్వరలోనే పర్యటిస్తారంటు న్నారు.

ముందు కాని చంద్రబాబు కుప్పం నియోజకవర్గంలో పర్యటించే అవకాశముంది. ఈసారి ఇక్కడ నాలుగు రోజుల పాటు చంద్రబాబు పర్యటించే అవకాశముందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.ప్రధా నంగా కుప్పంలోని టీడీపీ నేతలపై అసమ్మతి ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారు. వీరిని కట్టడి చేసేలా చంద్రబాబు పర్యటన కొనసాగనుంది. అదే సమయంలో తనకు కుప్పం ప్రజల అండ ఎంత అవ సరమో చంద్రబాబు ప్రజలకు వివరించనున్నారు. మండలాల వారీగా నేతలతో సమావేశాలు జరపనున్నారు. దీంతో పాటు కు ప్పం మున్సిపాలిటీ పరిధిలో పార్టీ అభ్యర్థుల ఎంపికపై కూడా చంద్రబాబు ఈ సందర్భంగా దృష్టి పెట్టనున్నారు.

# బీజేపీ ఒంటరేనా... ?



అమరావతి: ఏపీ రాజకీయాలు నెమ్మదిగా మారుతున్నాయి. దాదాపుగా ఏడేళ్ల పాటు ఏపీని పరోక్షంగా శాసించిన బీజేపీ ఇపుడు ఎవరికీ కానిదవుతోంది. ఒక విధంగా ఒంటరిగా మారుతోంది. దానికి కారణం జాతీయ స్థాయిలో మారుతున్న పరిణామాలే అని చెప్పాలి. జాతీయ స్థాయిలో బీజేపీ ప్రభ కొంత మసకబారుతోంది అన్న అంచనా అయితే ఉంది. ఉత్తరాదిన పెద్ద రాష్ట్రమైన ఉత్తర ప్రదేశ్ లో లఖీం పూర్ ఖేర్ ఘటన బీజేపీ ప్రతిష్టను దారుణంగా దెబ్బతీసింది అంటున్నారు. మూలిగే నక్క మీద తాటిపండు పడిన మాదిరిగా అసలే బీజేపీకి యూపీలో ఎదురుగాలి వీస్తోంది. దానికి తోడు అన్నట్లుగా లఖీంపూర్ ఖేర్ ఉదంతం జరిగింది. ఏకంగా రైతుల మీద నుంచి వాహనాలు దూసుకురావడం అందులో కేంద్ర మంత్రి అజయ్ మిశ్రా కుమారుడు ఉన్నారని ఆరోపణలు రావడంతో బీజేపీ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. మరో వైపు చూస్తే యూపీలో బీజేపీ ఓటమి పాలు అయితే మాత్రం జాతీయ స్థాయిలో కూడా అతి పెద్ద దెబ్బ పడడం ఖాయం. ఇక్కడ చెప్పుకోవాల్సింది ఏంటి అంటే యూపీ ఎన్నికల ఫలితాలు ఏపీ మీద కూడా పెను ప్రభావం చూపిస్తాయి అని. యూపీలో బీజేపీ ఓడిపోతే ఏపీలో రాజకీయం అంతే వేగంగా మారుతుంది. ఏపీలో ఇప్పటికే మిత్ర పక్షం జనసేన కాస్తా దూరం జరిగింది. అదే సమయంలో టీడీపీకి దగ్గర అవుతున్నట్లుగా సంకేతాలు ఇస్తోంది. ఇక టీడీపీ నిన్నటి దాకా బీజేపీ చెలిమి కోసం అర్రులు చాచింది. కానీ ఇపుడు మోడీ గ్రాఫ్ తగ్గిపోతోంది. జాతీయ స్థాయిలో విపక్ష కూటమి బలం పెరుగుతోంది అన్న లెక్కలతో తర్జన భర్జన పడుతోంది. ఏపీలో బీజేపీకి పెద్దగా బలం లేకపోయినా మళ్ళీ మోడీ కేంద్రంలో అధికారంలోకి వస్తారన్న అంచనాలతోనే టీడీపీ ఇన్నాళ్ళూ కమలానికి చేరువ కావాలని చూసింది. ఈసారి కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రాదు అన్న నిఖార్సైన లెక్క తేలితే మాత్రం టీడీపీ ప్లేట్ ఫిరాయిచడం ఖాయం. ఇప్పటికే బీజేపీ గూటి నుంచి పవన్ని జాగ్రత్తగా బయటకు తెచ్చే కసరత్తుని టీడీపీ చేపట్టింది. పవన్ ఏపీలో ఈ మధ్య చేసిన టూర్లో చేసిన కామెంట్స్ చూసుకుంటే ఆయన పల్లెత్తు మాట టీడీపీని అనలేదు. పైగా కమ్మ వారిని సపోర్ట్ చేసుకుంటూ మాట్లాడారు. అంటే ఏపీలో రేపటి రోజున పొత్తులకు ఈ రెండు పార్టీలకు ఎలాంటి అభ్యంతరం లేదనే తెలుస్తోంది. మరో వైపు చూస్తే బీజేపీకి యూపీలో విజయం దక్కి బలం పెరిగితే 2014 మాదిరిగానే మూడు పార్టీల పొత్తు ఉంటుంది. అలా కాదు అనుకుంటే ఈ కూటమి నుంచి బీజేపీ పోయి మరో జాతీయ పార్టీ కాంగ్రెస్ వచ్చి చేరుతుంది అంటున్నారు. కాంగ్రెస్‌తో ఏపీలో పొత్తు వల్ల అనేక లాభాలు ఉన్నాయని కూడా అంటున్నారు. ఆ పార్టీ ఓటు బ్యాంక్ ఎంతో కొంత వెనక్కు వస్తే అది కచ్చితంగా వైసీపీ ని పొలిటికల్ గా డ్యామేజ్ చేస్తుంది. అదే విధంగా జాతీయ స్థాయిలో రేపటి రోజున విపక్ష కూటమిని నాయకత్వం వహించే అవకాశాలు అధికంగా కాంగ్రెస్ కే ఉంటాయని టీడీపీ పెద్దలు ఊహిస్తున్నారు. కాంగ్రెస్ తో పాటు కమ్యూనిస్టులను కూడా ఏపీలో కలుపుకుని మహా కూటమిని ఏర్పాటు చేయడానికి చంద్రబాబు సమాలోచనలు చేస్తున్నారు అన్న మాట అయితే గట్టిగా వినిపిస్తోంది. అదే కనుక జరిగితే ఏపీలో బీజేపీ ఒంటరి అవుతుంది. మరో వైపు జగన్ని ఎదుర్కోవడానికి బలమైన కూటమి కూడా రెడీగా ఉంటుంది. చూడాలిమరి ముందుముందు ఎలాంటిపరిణామాలు సంభవిస్తాయో.

## సీనియర్ హత్యకు రూ 20 లక్షల సుపారీతో జూనియర్ ఇంజనీర్ల స్కెచ్

ముంబై : తమ ప్రమోషన్‌కు అడ్డుపడ్డాడనే ఆగ్రహంతో సీనియర్‌ను చంపేందుకు ఇద్దరు జూనియర్ ఇంజనీర్లు రూ 20 లక్షల సుపారీ ఇచ్చిన ఘటన ముంబైలో వెలుగుచూసింది. ఈ ఘటనలో మిరా-భయందర్ మున్సిపల్ కార్పొరేషన్ (ఎంబీఎంసీ)కు చెందిన ఇద్దరు జూనియర్ ఇంజనీర్లను అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దీపక్ ఖంబిట్ గత కొన్నేండ్లుగా తమకు ప్రమోషన్లు రాకుండా అడ్డుపడుతున్నాడనే కోపంతో జూనియర్ ఇంజనీర్లు యశ్వంత్ దేశ్‌ముఖ్, శ్రీకృష్ణ మోహితెలు దీపక్ హత్యకు కుట్రపన్నారు. రూ 20 లక్షల సుపారీతో కాంట్రాక్టు కిల్లర్స్‌ను రంగంలోకి దింపారు. సెప్టెంబర్ 29న కిరాయి హంతకులు దీపక్ బొరివలిలోని తన ఇంటికి వెళుతుండగా ఆయనను వెంబడించారు. కారులో వెనుకసీటులో కూర్చున్న దీపక్‌పై కాల్పులు జరపగా గ్లాస్ డోర్లు ధ్వంసమవడంతో పాటు ఆయనకు స్వల్ప గాయాలయ్యాయి. పోలీసుల దర్యాప్తులో ఇద్దరు జూనియర్ ఇంజనీర్ల ప్లాన్ బహిర్గతం కావడంతో వారితో పాటు కాంట్రాక్ట్ కిల్లర్ అమిత్ సిన్హా, షూటర్ అజయ్ సింగ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.

## వివేక హత్య కేసులో పెద్ద తలకాయలు మిస్

కడప:వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో చిక్కు ముడులు వీడుతున్నాయి. వివేకా హత్యకు గల కారణాలు ఇంకా తెలియక పోయినప్పటికీ నిందితులెవరన్న దానిపై స్పష్టత వచ్చింది. వివేకానందరెడ్డిని హత్య చేసింది ఉమాశంకర్ రెడ్డి, సునీల్ యాదవ్ లని ప్రస్తుతం సీబీఐ అధికారులు తేల్చారు. వారితో పాటు ఈ హత్యలో ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రమేయం ఉన్న వారిపై సీబీఐ అధికారులు ఆరా తీస్తున్నారు. దీనిపై కూడా త్వరలో స్పష్టత వస్తుందని సీబీఐ అధికారులు చెబుతున్నారు.వైఎస్ వివేకానందరెడ్డి హత్య జరిగి దాదాపు రెండేళ్లు కావస్తుంది. 2019 మార్చి 15వ తేదీ వివేకా హత్య జరిగింది. వివేకాను ఆయన ఇంటిలోనే అత్యంత కిరాతకంగా దుండగులు హత్య చేసిన సంగతి తెలిసిందే. గత మూడు నెలల నుంచి సీబీఐ అధికారులు అనేక మంది అనుమానితులను ప్రశ్నించారు. వీరిలో ఇప్పటికే నలుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. వీరిలో ప్రధాన నిందితులుగా ఉమాశంకర్ రెడ్డి, సునీల్ యాదవ్ లని సీబీఐ అధికారుల విచారణలో వెల్లడయింది.ఉమాశంకర్ రెడ్డిది ఈ హత్యకేసులో ప్రధాన పాత్రగా సీబీఐ అధికారులు అనుమానిస్తున్నారు.

# ముందుకు సాగని పునరావాసం

ఏలూరు, : రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు పోలవరం నిర్వాసితులకు శాపంగా మారుతోంది. ప్రాజెక్టు పనులు జరుగుతున్న కొద్దీ గోదావరికి కొద్దిపాటి వరద వచ్చినా గ్రామాలు నీట మునగడం, నిర్వాసితులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని చెట్టుకొకరు, పుట్టకొకరుగా చెల్లాచెదురవుతుండటం రెండు సంవత్సరాలుగా చూస్తున్నాం. ఇటువంటి పరిస్థితుల్లో పునరావాస పనులను శరవేగంగా పూర్తి చేయాల్సిన అవసరం గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు! 41 మీటర్ల ఎత్తును పరిగణలోకి తీసుకుని 40 శాతం పునరావాస పనులు జరిగినట్టు చెబుతున్నప్పటికీ వాస్తవం వేరు! మొత్తం ప్రాజెక్టు పనులను పరిగణలోకి తీసుకుంటే ఇప్పటివరకు పునరావాసం జరిగింది కేవలం 20 శాతం మాత్రమే! ఇంకా 80 శాతం పునరావాస పనులను పూర్తి చేయాల్సిఉంది. ఈ పనులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన నిధుల పరిస్థితి ఇంకా ఘోరం. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే ప్రాజెక్టు పనులకు సంబంధించి నిర్మాణ సంస్థలకు, కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన మొత్తం కేంద్ర ప్రభుత్వం నుండి దాదాపుగా ఎప్పటికప్పుడు వస్తోంది. అదే ప్రాజెక్టు కోసం తమ సర్వస్వాన్ని త్యాగం చేస్తున్న సామాన్య ప్రజల పునరావాసానికి సంబంధించిన నిధుల విడుదలలో మాత్రం తీవ్ర నిర్లక్ష్యం నెల కొంటోంది. తాజాగా నీటిపారుదల శాఖ తయారు చేసిన గణారకాలను పరిశీలిస్తే పునరావాసంతోసహా మొత్తం ప్రాజెక్టు పనులు 41.53 శాతం పూర్తయ్యాయి. ఇరదులో 77.43 శాతం ప్రాజెక్టు నిర్మాణ పనులు, 20.19 శాతం సహాయ పునరావాసం పనులు జరిగినట్లు అధికారులు తేల్చారు. నిర్వాసిత కుటుంబాల పరంగా చూసినప్పుడు 8 మండలాల్లోని 356 గ్రామాల్లో పోలవరం నిర్మాణంతో 1,05,601 కుటుంబాలు నిర్వాసితులున్నారు. వీరిలో కేవలం నాలుగు వేల కుటుంబాలకే పునరావాసం కల్పిం చారు. ఇది మొత్తం ప్రాజెక్టు ప్రభావిత కుటుంబాల్లో (పిఎఎఫ్) కేవలం నాలుగు శాతం మాత్రమే. భూ సేకరణ, పునరావాస పనుల కోసం 33,168 కోట్లు రూపాయలు ఖర్చు అవుతాయని తొలుత అంచనా వేసిన సంగతి తెలిసిందే. కేంద్రం ఆంక్షల నేపథ్యంలో దీనికి 28,172 కోట్ల రూపాయలకు కుదిస్తూ కొత్త అంచనాలను రూపొందించారు. ఈ మొత్తాన్ని విడుదల చేయడానికి కూడా కేంద్రం మీనమేషాలు లెక్కిస్తోంది. ఈ మొత్తంలో ఇప్పటి వరకు భూసేకరణకు 3, 723 కోట్లు, సహాయ పునరావాసానికి 1,413 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసింది. అధికారులు తయారు చేసిన నివేదిక ప్రకారం భూ సేకరణకు ఖర్చు చేసిన మొత్తానికి, పునరావాసానికి సంబంధించి 1376 కోట్ల రూపాయలకు బిల్లులను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించారు. దీనిలో భూసేకరణకు సంబంధిరచి 3,431 కోట్ల రూపాయలు పునరావాసానికి సంబంధించి కేవలం 935 కోట్ల రూపాయలు మాత్రమే కేంద్ర ప్రభుత్వం నుండి విడుదలయ్యాయి. భూ సేకరణ పునరావాసానికి చేసిన ఖర్చుకు సంబంధించి ఇంకా 731 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వానికి రావాల్సిఉంది. మరో 37 కోట్ల రూపాయలకు సంబంధించి బిల్లులు పోలవరం ప్రాజెక్టు అథార్టీ వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. ఈ మొత్తం విడుదలైతే కానీ పునరావాస పనులు ముందుకు పడే పరిస్థితికనిపించడం లేదు. ఇంకా 23 వేల కోట్ల రూపాయల దాకా పునరావాసం కోసం ఖర్చు చేయాల్సిఉంది. ఖర్చు చేసిన మొత్తమే కేంద్రం నుండి రాని నేపథ్యంలో ఇంకా అవసరమైన నిధుల పరిస్థితి ఏమిటన్నది చర్చనీయాంశంగా మారింది. హెడ్ వర్క్, కాలువలతో పాటు ఇతర పనులకు కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు ఎప్పటికప్పుడు విడుదలవుతున్నాయి. వీటిలో ఎక్కువ భాగం కాంట్రాక్టర్లకు చెల్లించేవే కావడం గమనార్హం. హెడ్ వర్క్స్‌కు సంబంధించి ఇప్పటివరకు 4852 కోట్ల రూపాయలు ఖర్చు చేయగా,4391 కోట్ల రూపాయలు కేంద్రం నుండి విడుదలయ్యాయి. కుడి, ఎడమకాలువలకు సంబంధించి 2405 కోట్ల రూపాయలు ఖర్చుకాగా 2195 కోట్ల రూపాయలు విడుదలయ్యాయి.

# పార్లమెంటులో బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టాలి

మందమర్రి డిసెంబర్ 6: ఇప్పుడు జరుగుతున్న పార్లమెంట్ సమావేశాలలో బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి చట్టసభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈరోజు మంచిర్యాల పట్టణంలోని అమరవీరుల స్తూపం దగ్గర బీసీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్లకార్డ్స్ లతో నిరసన వ్యక్తం చేస్తూ నాయకులు మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం వచ్చి 76 సంవత్సరాలు అవుతున్న దేశ జనాభాలో 10%లేని అగ్రవర్ణాలు దేశాన్ని రాష్ట్రాన్ని 76 సంవత్సరాలు పాలిస్తున్నారు దేశ జనాభా 60 శాతం ఉన్న బీసీలు అగ్రవర్ణాల చేతిలో పాలించబడుతున్నారు ఇదేనా ప్రజాస్వామ్యం ఇదేనా సామాజిక న్యాయం అని అడుగుతున్నాం పార్లమెంటులో ప్రాతినిధ్యం వహిస్తున్న 36 పార్టీల నుండి 32 పార్టీలు బీసీ రిజర్వేషన్ బిల్లుకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వానికి లేఖలు ఇచ్చాయి అలాగే తొమ్మిది రాష్ట్ర ప్రభుత్వాలు అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వాన్నికి పంపినప్పటికీ బిల్లు పెట్టకపోవడం అంటే ఇది పూర్తిగా బీసీల పట్ల నిర్లక్ష్య వైఖరిగా భావిస్తున్నాం ఏ ఉద్యమం జరగకూడనే అగ్రవర్ణాలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించిన ప్రభుత్వం గత 40 సంవత్సరాలుగా బీసీ బిల్లు ప్రవేశపెట్టాలని ఉద్యమాల నడుస్తున్నప్పటికీ బిల్లు పెట్టకపోవడం అంటే పూర్తిగా బీసీ పట్ల కుట్రగా భావిస్తున్నాం ఇప్పటికైనా బీసీలకు రావాల్సిన ప్రజాస్వామ్య వాటా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం లేనిపక్షంలో రానున్న రోజుల్లో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మెడలు వంచి ఉద్యమాలు చేసి మా వాటా సాధించుకునే దిశగా మా ఉద్యమాలు ఉంటాయని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బీసీ సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి సంగం లచ్చన్న రాష్ట్ర నాయకులు గజ్జల వెంకన్న. మంచిర్యాల పట్టణ అధ్యక్షులు బోడెంకి మహేష్. శ్రీపతి రాములు ఆరెందుల రాజేశం మొలుగూరి వెంకటేష్ కట్కూరి శ్రీనివాస్ గుండా రాజమల్లు అంకమ్ సతీష్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

ఇప్పుడు జరుగుతున్న పార్లమెంట్ సమావేశాలలో బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి చట్టసభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈరోజు మంచిర్యాల పట్టణంలోని అమరవీరుల స్తూపం దగ్గర బీసీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్లకార్డ్స్ లతో నిరసన వ్యక్తం చేస్తూ నాయకులు మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం వచ్చి 76 సంవత్సరాలు అవుతున్న దేశ జనాభాలో 10%లేని అగ్రవర్ణాలు దేశాన్ని రాష్ట్రాన్ని 76 సంవత్సరాలు పాలిస్తున్నారు దేశ జనాభా 60 శాతం ఉన్న బీసీలు అగ్రవర్ణాల చేతిలో పాలించబడుతున్నారు ఇదేనా ప్రజాస్వామ్యం ఇదేనా సామాజిక న్యాయం అని అడుగుతున్నాం పార్లమెంటులో ప్రాతినిధ్యం వహిస్తున్న 36 పార్టీల నుండి 32 పార్టీలు బీసీ రిజర్వేషన్ బిల్లుకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వానికి లేఖలు ఇచ్చాయి అలాగే తొమ్మిది రాష్ట్ర ప్రభుత్వాలు అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వాన్నికి పంపినప్పటికీ బిల్లు పెట్టకపోవడం అంటే ఇది పూర్తిగా బీసీల పట్ల నిర్లక్ష్య వైఖరిగా భావిస్తున్నాం ఏ ఉద్యమం జరగకూడనే అగ్రవర్ణాలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించిన ప్రభుత్వం గత 40 సంవత్సరాలుగా బీసీ బిల్లు ప్రవేశపెట్టాలని ఉద్యమాల నడుస్తున్నప్పటికీ బిల్లు పెట్టకపోవడం అంటే పూర్తిగా బీసీ పట్ల కుట్రగా భావిస్తున్నాం ఇప్పటికైనా బీసీలకు రావాల్సిన ప్రజాస్వామ్య వాటా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం లేనిపక్షంలో రానున్న రోజుల్లో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మెడలు వంచి ఉద్యమాలు చేసి మా వాటా సాధించుకునే దిశగా మా ఉద్యమాలు ఉంటాయని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బీసీ సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి సంగం లచ్చన్న రాష్ట్ర నాయకులు గజ్జల వెంకన్న. మంచిర్యాల పట్టణ అధ్యక్షులు బోడెంకి మహేష్. శ్రీపతి రాములు ఆరెందుల రాజేశం మొలుగూరి వెంకటేష్ కట్కూరి శ్రీనివాస్ గుండా రాజమల్లు అంకమ్ సతీష్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

## ఆత్మగౌరవానికి ప్రతీక
# నల్ల నేల అగ్ని పుష్పాలు

మందమర్ర డిసెంబర్ 6: ఆప్యాయతలు, అనురాగాలు, అభిమానాలు అధిగమించి అత్యున్నత శిఖరాలను అధిరోహించిన మనుషులకు కేంద్రం కోల్ బెల్ట్ ప్రాంతం. ఏరులై పారిన సారాయి పై సంఘటిత శక్తిగా ఉద్యమం మొదలుపెట్టిన త్యాగాల తల్లులు, కత్తులబోను లాంటి కాలరీ ప్రాంతంలో గూండాయిజం, అత్యాచారాలకు ఆయుధం ఎత్తి చూపి, జులుం పై లడాయి చేసి అహంకారాన్ని ఎడమ కాలితో తన్ని జైలు గోడలనే ఉద్యమ పాఠశాలలుగా భావించిన అగ్ని పుష్పాలకు వికసించిన నేల ఇది. సింగరేణి సమ్మె సైరెన్ మోగించి అగ్గిరాజేసిన చీకటి సూర్యులు ఢిల్లీ, నోయిడా వరకు అగ్గి సెగలను తాకించిన తీరుకు తర్పణం తెలంగాణ ఉద్యమం. గడిచిన దశాబ్దంలో నేతల నడవడికతో నిర్బంధాలు, నియంత్రణలు, నిరుద్యోగం, కటిక పేదరికంతో తల్లడిల్లిన తల్లి తెలంగాణ మార్పు కోసం మడమ తిప్పని చాపకింద నిరులాంటి పోరాటం చేయడానికి ముళ్ళ మార్గాన్ని పూల మార్గంగా మార్చి నెత్తిన ఎత్తుకున్నోళ్లే నేలకేసి కొడుతారని చాటిచెప్పిన నల నేల గుండె చప్పుడు, సింగరేణి యుద్ధ నౌక, కార్మిక హక్కుల దిక్సూచి మునీర్ సార్..

# అనుమానాలు వీడని అంబేడ్కర్ మరణం

(నేడు అంబేద్కర్ వర్ధంతి)

మందమర్రి డిసెంబర్ 6: బాబా సాహెబ్ డా" బీఆర్ అంబేడ్కర్ 1956, అక్టోబర్ 14న నాగపూర్‌లో లక్షల మంది అనుచరులతో హిందూ మతాన్ని వదిలి, బౌద్ధం స్వీకరించారు. నాగపూర్ నాగజాతి ప్రజలు జీవించిన భూమి గనుక,వారంతా బౌద్ధులు గనుక, తాను బౌద్ధం స్వీకరించడానికి నాగ పూర్‌ను ఎంచుకున్నానని ఆయన ప్రకటించారు. అంతే గాని, నాగ్‌పూర్‌లో ఆరెస్సెస్ వారి ప్రధాన కార్యాలయం ఉంది గనుక, వారి ప్రాముఖ్యం తగ్గించడానికి తను ఆ పట్టణాన్ని ఎంచుకోలేదనీ వివరణ ఇచ్చారు. అయితే,ఆ తర్వాత 52 రోజులకే (డిసెంబర్ 6) అంబేడ్కర్ కన్ను మూశారు. ఆయన మరణం వెనుక ఓ కుట్ర ఉందనీ, ఆయన మరణించిన నాటి నుండి నేటి దాకా ఒక ఆరో పణ ఉంది. ఆ ఆరోపణ నిజం కాదని అటు భారత ప్రభుత్వం గానీ, ఇటు ఆరోపణలు ఎదుర్కొన్న వర్గాలు గానీ ఆధారాలు, వివరణలు ప్రజల ముందు పెట్టలేదు. అందువల్ల అనుమానాలు అనుమానాల్లాగే ప్రజల మన సుల్లో సజీవంగా ఉన్నాయి. ఆ రోజుల్లో జీవించి ఉన్న ఇ.వి.ఆర్. పెరియార్ తన వార్తా పత్రిక 'విడుదలై'లో ఇలా రాశారు. 'డాక్టర్ అంబే ద్కర్ చనిపోయారని అకస్మాత్తుగా ప్రకటించడం వెనుక ఏదో కుట్ర ఉందని నాకు అనిపిస్తోంది. గాంధీ మరణం వెనుక ఏ కారణం, ఏ కుట్ర ఉన్నాయో అలాంటివే అంబేడ్కర్ చనిపోవడం వెనక ఉన్నాయని నేను బలంగా నమ్ముతున్నాను' అంటూ చాలా వివరంగా రాశారు. మొత్తం మీద ఆయన వెలిబుచ్చిన ఆవేదనలోని సారాంశం ఏమిటంటే – గాంధీ మరణానికి కారకులెవరో, వారే అంబేడ్కర్ మరణాకి కూడా కారకులని! అందుకు అవకాశమిచ్చే పలు అంశాలు కూడా ఆ రోజుల్లో చాలా బయటికి వచ్చాయి. 'తన తండ్రికి విషమిచ్చి తెలియకుండా చంపేశారని' స్వయానా అంబేడ్కర్ కుమారుడు యశ్వంత్ ఒక అభిప్రాయం వెలిబుచ్చారు. అంబేడ్కర్ అభిమానులంతా యశ్వంత్‌ను బలపరిచారు. అంబేడ్కర్ మరణవార్త ఈ దేశ ప్రజలకు అనుమానాస్పదమైన వార్త అయింది. 'తన తండ్రిది సహజ మరణం కాదనీ, హత్య అనీ – దోషులెవరో తేల్చాలనీ – అంబేడ్కర్ కుమారుడు యశ్వంత్ నాటి ప్రధాని నివాసం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఢిల్లీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అంబేడ్కర్ మరణం తర్వాత పదకొండవ రోజున, ఆయన అనుయాయులు ఢిల్లీ వీధుల్లో పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహించారు. నాటి ప్రధాని, రాష్ట్ర పతులకు లిఖితపూర్వక నివేదికలు, విన్నపాలు అంద జేశారు. అంబేడ్కర్ మరణం వెనక ఏం జరిగిందో తేల్చాలని వారు డిమాండ్ చేశారు. నాటి ప్రధాని నెహ్రూ స్పందించి నిజనిర్ధారణ కమిటీని నియమించారు. కమిటీ భారత ప్రభుత్వానికి అందజేసిన రిపోర్టు ఆనాటి నుండి ఈనాటి వరకు ప్రజల ముందుపెట్టలేదు. ఒకవేళ రహస్యాలేవీ లేకపోతే, అది బయటపెడితే అన్ని అనుమానాలకూ తెరపడినట్ట య్యేది కదా! ఢిల్లీ పోలీస్ ఐజీ ఇచ్చిన వివరణను మాత్రం 1957 నవంబర్ 27 నాడు – అంటే దాదాపు సంవత్సరం తర్వాత, అప్పటి హోంమంత్రి గోవింద్ వల్లభ్ పంత్‌తో పార్లమెంట్‌లో ఒక ప్రకటనగా ఇప్పించారు. 'అంబేడ్కర్ మరణం సహజమైందని'– ఆ ప్రకటన సారాంశం! అదొక కంటి తుడుపు ప్రకటన అని దేశ ప్రజలు ఆనాడే భావించారు. అసంతృప్తితో రగిలిపోయారు. ఆనాటి నుండి నిరసనలు వెల్లువెత్తుతూనే ఉన్నాయి. వ్యాసాలు, పుస్త కాలు ప్రచురింప బడుతూనే ఉన్నాయి. అసహనం, అసంతృప్తి ఏదోరకంగా బయట పడుతూనే ఉంది. తాజాగా ఈ మధ్యే 2021 జనవరి 26 నాడు నాగపూర్ ఆరెస్సెస్ ప్రధాన కార్యాలయం ముందు – అంబేడ్కర్ ఎలా చని పోయారో తేటతెల్లం చేయాలని పెద్దఎత్తున నిరసన ప్రదర్శన జరిగింది. జనవరి 26నే ఎందుకు ఎంచుకున్నా రంటే... ఆ తేదీన అంబేడ్కర్ రచించిన భారత రాజ్యాంగం అమలులోకి వచ్చింది గనుక! వారి పాత్ర లేకపోతే జనం వెళ్ళి వారి కార్యాలయం ముందు ఎందుకు నిరసన ప్రదర్శనలిస్తారూ? అర్థం చేసుకోవాల్సిన విషయం! నెహ్రూజీ తొలి ప్రధాని అయ్యారు కాబట్టి, సోష లిజానికి, వైజ్ఞానిక ప్రగతికి ఆయన ప్రాధాన్యమిస్తూ వచ్చారు. అప్పుడు వీరి ఆటలు అంతగా సాగలేదు. అయినా, వారి లక్ష్యసాధనకు వారు నిరంతరం కృషి చేస్తూనే వస్తున్నారు. దాని ఫలితాలను నేడు కూడా మనం చూస్తూనే ఉన్నాం! అంబేడ్కర్‌ది సహజ మరణమా? లేక హత్యా అనేది ఆరోజుల్లో బయటికి రాలేదు. 67 ఏళ్ళ తర్వాత, ఆధారాలన్నీ చెదిరిపోయిన తర్వాత, ఇప్పుడు బయటికి వస్తుందన్న నమ్మకం లేదు గానీ – గతంలో జరిగిన కొన్ని వాస్తవాలు ఈ తరానికి తెలియజేయడం అవసరం అనిపించింది. అయితే,బాబా సాహెబ్ అర్ధంతరంగా వదిలేసిన కర్తవ్యాలనూ, రాజ్యాంగబద్ధమైన హక్కుల సాధననూ ఈ తరం యువతీ యువకులు ముందుకు తీసుకుపోవాల్సి ఉంది. ఈ పోరాటం నిరంతరం కొనసాగుతూ ఉండా ల్సిందే!

# తెలంగాణ ఎమ్మెల్యేల్లో 72 మంది గ్రాడ్యుయేట్లు



హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీకి ఎన్నికైన ఎమ్మెల్యేలకు సంబంధించిన పలు వివరాలను ఏడీఆర్ వెల్లడించింది. ఎంత మంది ఎమ్మెల్యేలు కోటీశ్వరులు..? ఎంత మందిపై క్రిమినల్ కేసులు ఉన్నాయనే వివరాలను కూడా తెలిపింది. దాంతో పాటు ఎంత మంది ఏం చదువుకున్నారు అనే విషయాలను కూడా ఏడీఆర్ ప్రకటించింది.

119 మంది ఎమ్మెల్యేల్లో 114 మంది కోటీశ్వరులు కాగా, 82 మందిపై క్రిమినల్ కేసులు నమోదైనట్లు తెలిపింది. ఇక 119 మందిలో 72 మంది డిగ్రీ, ఆపై చదువులు చదివిన వారు ఉన్నారు. 40 మంది ఐదు నుంచి 12వ తరగతి దాకా చదివిన వారు ఉన్నారు. ఐదుగురేమో డిప్లొమా హోల్డర్స్ కాగా, ఇద్దరు ఎమ్మెల్యేలకు చదవడం మాత్రమేవచ్చు. 25 నుంచి 50 ఏండ్ల మధ్య వయసున్న వారు 23 మంది ఉండగా, 51 నుంచి 80 ఏండ్ల వయసున్న వారు 96 మంది ఉన్నారు. 119 మంది ఎమ్మెల్యేల్లో 10 మంది మహిళలు ఉన్నారు.

# సింగరేణి ఎన్నికలకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్..
## కార్మికుల సంఘాల్లో హడావిడి షురూ



సింగరేణి డిసెంబర్ 06: తెలంగాణ రాష్ట్రంలో మరో ఎన్నికల సందడి ప్రారంభమైంది. డిసెంబర్ 27వ తేదీన సింగరేణి సంస్థలో గుర్తింపు సంఘం ఎన్నికల నిర్వాహణ కోసం రంగం సిద్ధమైంది. ఉత్తర తెలంగాణ ప్రాంతంలోని ఆరు జిల్లాల్లో విస్తరించి ఉన్న సింగరేణి సంస్థలో గుర్తింపు సంఘం ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. అక్టోబర్ నెలలో జరగాల్సిన ఈ ఎన్నికలు, అనేక తర్జనభర్జనల మధ్య కోర్టు ఆదేశాల మేరకు వాయిదా పడ్డాయి. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో వాయిదా పడిన సింగరేణి ఎన్నికలను డిసెంబర్ 27న నిర్వహించేందుకు రంగం సిద్ధం చేశారు అధికారులు. షెడ్యూల్ ప్రకారం ఇప్పటికే నామినేషన్ల ప్రక్రియ పూర్తయింది. గుర్తుల కేటాయింపు కూడా జరిగిన నేపథ్యంలో తాజాగా డిప్యూటీ CLC, సింగరేణి కార్మిక సంఘాలకు ఓటర్ల జాబితాను అందజేశారు.

కార్మిక శాఖ సమర్పించిన జాబితా ప్రకారం సంస్థ వ్యాప్తంగా మొత్తం 39,832 మంది ఓటర్లు ఉండగా, ఓటర్ల జాబితాపై డిసెంబర్ ఆరవ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరించనున్నారు. ఎనిమిదో తేదీన తుది ఓటర్ల జాబితాను ప్రకటించనున్నారు. మొత్తం మీద ఎన్నికల నిర్వహణకు రంగం సిద్ధమైన నేపథ్యంలో ఎన్నికల్లో పోటీ చేసేందుకు అర్హత సాధించిన 13 కార్మిక సంఘాలు, ఇక ప్రచారంపై దృష్టి సారించనున్నాయి. కార్మికులను ప్రసన్నం చేసుకోవడం కోసం వ్యూహరచనల్లో నిమగ్నమయ్యాయి. అయితే, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కోల్ బెల్ట్ ప్రాంత వ్యాప్తంగా గల 11 నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం, ఆ పార్టీ అనుబంధ INTUC శ్రేణులకు నూతన ఉత్తేజాన్ని కల్పించింది. సింగరేణి ఎన్నికల్లో సైతం పై చేయి సాధించేందుకు INTUC సీరియస్ గా ప్రయత్నాలను మొదలుపెట్టింది. సంస్థలో బలంగా ఉన్న AITUC కూడా సింగరేణి ఎన్నికల్లో విజయం కోసం విస్తృత ప్రయత్నాలు చేస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ సిపిఐ ల మధ్య పొత్తు కుదిరిన నేపథ్యంలో సింగరేణి ఎన్నికల్లో AITUC -- INTUC యూనియన్ల మధ్య కూడా అవగాహన కుదురుతుందా..? లేదంటే ఎవరికి వారుగా పోటీ చేస్తారా..? అనే అంశాలపై ఆసక్తికరమైన చర్చ కొనసాగుతోంది.

ఇక గత ఎన్నికల్లో విజయం సాధించి గుర్తింపు సంఘంగా వ్యవహరించిన BRS అనుబంధ TBGKS వ్యవహారం ఎలా ఉంటుందనేది కూడా ఆసక్తికరంగా మారింది. అసెంబ్లీ ఎన్నికల్లో BRS ఘోర పరాజయాన్ని చవిచూసిన నేపథ్యంలో సింగరేణి ఎన్నికలు TBGKS కు ఎలాంటి ఫలితాలను అందిస్తాయోనన్న అంశం ప్రస్తుతం చర్చనీయాంకంగా మారింది.

# మనువాధ భావజాలాన్ని ఓడించాలి

## – సీపీఐ(ఎం) పిలుపు

కంటేశ్వర్ డిసెంబర్ 06: మనువాద భావజాలాన్ని ఓడించాలి అని సిపిఎం నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక పులాంగ్ చౌరస్తాలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి బాలులు అర్పించడం జరిగింది. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి ఉండ కులాలను వ్యత్యాసాలను తగ్గించటం తో పాటు ప్రజలందరికీ సరైనటువంటి ఫలాలను అందటం కొరకు మను వాదాన్ని ఎదిరించి అందరికీ సమానత్వాన్ని కల్పించటం కోసం భారత రాజ్యాంగాన్ని దేశ పౌరులకు అందించిన మహా వ్యక్తి డాక్టర్ అంబేద్కర్ అని భారత పాలకులు భారత రాజ్యాంగాన్ని ఆమల జరుపకుండా సమాజంలో వ్యత్యాసాలను కొనసాగించటం కోసం మనువాద సిద్ధాంతాన్ని ఆచరించే పద్ధతుల్లో విధానాలను కొనసాగించటం వల్ల కులాల పేరుతో మతాల పేరుతో ప్రజలను విభజిస్తూ వైశ్యామ్యాలను రెచ్చగొట్టే విధంగా మత్తత్వ భావుజాలాన్ని పెంచడం కొరకు ప్రయత్నించటం జరుగుతుందని మతతత్వ భావజాలానికి వ్యతిరేకంగా ప్రజలందరూ సంఘటితంగా మనువాదాన్ని ఎదిరించాలని అప్పుడే




డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయం నెరవేరుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట్రాములు జిల్లా కమిటీ సభ్యులు పిసూరి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆ ఇద్దరిలో ఒకరికి ఐటీ మంత్రి పదవి!

హైదరాబాద్ డిసెంబర్ 06: రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఏర్పడబోయే కొత్త మంత్రివర్గంలో ఐటీ మంత్రి పదవి ఎవరిని వరిస్తుందనేది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. బెంగళూరు తర్వాత దేశంలోనే హైదరాబాద్ నగరం ఐటీలో అగ్రగామిగా ఉంది. తెలంగాణా ఏర్పడ్డాక రెండు పర్యాయాలు కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో ఉంటే, ఆ రెండుసార్లూ ఈ శాఖను కేటీఆరే చేపట్టారు. రాష్ట్రంలో ఐటీ రంగాన్ని బలోపేతం చేయడంలో ఆయన చెప్పుకోదగిన పాత్ర పోషించారు. కొత్త మంత్రివర్గంలో ఐటీ మంత్రి కోసం రెండు పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి. వారిలో మాజీ మంత్రి, సీనియర్ కాంగ్రెస్ నేత కుందూరు జానారెడ్డి తనయుడు జైవీర్ ఒకరైతే, ఎల్లారెడ్డినుంచి గెలిచిన మదన్ మోహన్ రావు మరొకరు. ఐటీ రంగంలో యువతకు ఉద్యోగావకాశాలు పెంచేందుకు టీ–హబ్ స్థాపించాలన్న ఆలోచన కేటీఆర్ దే. ట్రిపుల్ ఐటీ, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్, నేషనల్ అకాడమీ ఆఫ్ లీగల్ స్టడీస్ అండ్ రీసెర్చ్ సంస్థల భాగస్వామ్యంతో తెలంగాణా ప్రభుత్వం ఏర్పాటు చేసిన టీ–హబ్.. అంకుర పరిశ్రమలకు ఊతమిస్తూ, యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందిస్తోంది. మరోవైపు, గూగుల్ అమెరికా వెలుపల అతి పెద్ద క్యాంపస్ ను హైదరాబాద్ లో ఏర్పాటు చేస్తోంది. మైక్రోసాఫ్ట్ కూడా భారీ డేటా సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చింది. ఫాక్స్ కాన్ వంటి దిగ్గజ కంపెనీలు హైదరాబాద్ లో తమ ఉత్పత్తుల తయారీకి శ్రీకారం చుడుతున్నాయి. 2022–23 సంవత్సరంలో ఐటీ ఎగుమతులు 2.41 లక్షల కోట్లకు చేరుకోవడంలో తెలంగాణా పాత్రను తక్కువ అంచనా వేయలేం. కొత్తగా ఎన్నికైన యువకుల్లో ఐటీ మంత్రి పదవి చేపట్టేందుకు అన్ని అర్హతలూ ఉన్న యువకులు



ఇద్దరే ఇద్దరు కనిపిస్తున్నారు. వారిలో మొదటి పేరు జయవీర్. మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి తనయుడైన జైవీర్.. న్యూ యార్క్ యూనివర్శిటీలో బిజినెస్ ఇంజనీరింగ్ లో మాస్టర్స్ డిగ్రీ తీసుకున్నారు. ఐటీ రంగంపై పూర్తి అవగాహన ఉన్న జైవీర్ కు చురుకైన యువ నాయకుడిగా పేరుంది. చక్కటి వాగ్ధాటి కలిగిన నాయకుడు కూడా. ఆయన శాసనసభకు ఎన్నిక కావడం ఇదే మొదటిసారి. తాజా ఎన్నికల్లో నాగార్జునసాగర్ నియోజకవర్గంనుంచి 56 వేల ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఇక ఐటీ మంత్రి పదవికి అన్ని అర్హతలూ ఉన్న మరొక యువ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు. ఎల్లారెడ్డి నుంచి గెలిచి, తాజాగా అసెంబ్లీలోకి అడుగు పెట్టబోతున్న మదన్ మోహన్ కూడా విద్యాధికుడు. ఎన్జీ రంగా అగ్రికల్చర్ యూనివర్శిటీనుంచి ఎమ్మెస్, వార్టన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ నుంచి ఎంబీఏ పూర్తి చేసిన మదన్ మోహన్, ప్రస్తుతం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఐటీ సెల్ అధ్యక్షుడిగా పనిచేస్తున్నారు.

# కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డిని సన్మానించిన జిల్లా ఐకెపి ఉద్యోగులు

గాంధారి డిసెంబర్ 06: కామారెడ్డి ఎమ్మెల్యే అన్న కాటిపల్లి వెంకటరమణ రెడ్డి కలిసి శాలువా కప్పి సన్మానం చేసిన ఐకెపి వివోఏ ఉద్యోగుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పఠాన్ గౌస్ ఖాన్ ఆధ్వర్యంలో ఐకేపీ జిల్లా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డిని సన్మానించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శివరాం నాయక్ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు సరిత కామారెడ్డి మండల అధ్యక్షుడు శివకుమార్ మాచారెడ్డి మండల అధ్యక్షుడు అంకం కిషోర్ కుమార్ దోమకొండ మండల నాయకులు రాజశేఖర్ సువర్ణ బిక్నూర్ దోమకొండ రామారెడ్డి రాజంపేట సదాశివ నగర్ మండలాల రాజలింగం మమత సప్న లావణ్య లక్ష్మి సౌజన్య హారిక మధులత సుధాకర్ భూలక్ష్మి జమున చంద్రకళ షాహిన్ విదిత సుజాత విజయ కామారెడ్డి వెంకటరమణ రెడ్డి ఎమ్మెల్యే సన్మాన కార్యక్రమం లో పాల్గొన్నారు.



Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**